ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
భద్రాద్రి కొత్తగూడెం
16
శుక్రవారం 5 జనవరి 2018
గురువారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 14





కబ్జా.. దర్జా!

ఆంధ్రజ్యోతి నిఘా


- ఇల్లెందులో భూ మాయ
- వందలాది ఎకరాలు ఆక్రమణ
- విలువ రూ. కోట్లల్లో.. యథేచ్ఛగా అమ్మకాలు
- నిమ్మకు నీరెత్తినట్టు రెవెన్యూ శాఖ తీరు

కబ్జా.. ఇది దర్జాగా చేసిన కబ్జా. ఒకటి కాదు రెండు కాదు వందలాది ఎకరాలు ఆక్రమించారు. బ్రిటీష్ హయాంలో నిజాం బొగ్గు తవ్వకానికి భూములిస్తే.. తదనంతరం సింగరేణి రెవెన్యూ శాఖకు స్వాధీనం చేసింది. కానీ ఇక్కడే అసలు కథ ప్రారంభమైంది. రక్షణగా ఉండాల్సిన ఆ శాఖ కబ్జాదారులకు సలాం కొట్టింది. ఇదే అదునుగా అక్రమార్కులు రిజిస్ట్రేషన్ చేసేందుకు వీలు లేనిచోట దొడ్డిదారిన పత్రాలు సృష్టించారు. యథేచ్ఛగా అమ్మకాలు సాగించారు. రూ.కోట్లల్లో గడించారు. ఇందులో రెవెన్యూకూ వాటాలు ఇచ్చారు. ఇప్పుడు ఆ భూముల్లో నిర్మాణాలు వెలుస్తున్నాయి. ప్రస్తుతం ఆ స్థలాలు రికార్డుల్లో మాత్రమే ఉన్నాయి.. భూములు మాత్రం కబ్జాదారుల ఆక్రమణలో ఉన్నాయి. ఇదీ స్థూలంగా ఇల్లెందులో అడ్డూఅదుపు లేకుండా సాగుతున్న భూమాయ!

- ఇల్లెందుటౌన్

14


609 సర్వే నెంబర్‌లో అక్రమ నిర్మాణాలు


బాధ్యతలు స్వీకరిస్తున్న సత్పథి

పేదలకు సేవ చేయాలన్నదే లక్ష్యం

- విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- నా బాధ్యతలను నూరుశాతం నిర్వహించేందుకు కృషి చేస్తా
- రామాలయంలో ప్రత్యేక పూజలు
- సబ్‌కలెక్టర్ పమెలా సత్పథి.. విధుల్లో చేరిక

16

టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీడీఎఫ్

- గిరిజనులపై చేయి వేస్తే సహించం
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పోతినేని
- ముగిసిన జిల్లా మహాసభలు

14


జిల్లా కార్యదర్శిగా ఎంపికైన అన్నవరపు కనకయ్య

బిడ్డా.. భారమయ్యామా?

- ఇంట్లోకి రానివ్వని కుమారుడు
- ఇంటి ఎదుట వృద్ధతల్లిదండ్రుల నిరసన
- న్యాయం చేయాలంటూ అధికారులకు వేడుకోలు

పున్నామ నరకం నుంచి తప్పించేవాడు పుత్రుడు. కానీ బతికుండగానే నరకం చూపిస్తే.. పుట్టనేమి.. వాడు గిట్టనేమి..వృద్ధాప్యంలో ఆసరాగా ఉండాల్సిన వాడు కుమారుడు. రోగాలతో బాధపడుతుంటే ఇంట్లోకి రానీయకుండా తాళం వేస్తే... వాడు ఉండి ఎందుకు, లేకెందుకు.. ఒంట్లో సత్తువ ఉన్నన్నాళ్లు కొడుకు ఉన్నతి కోసం పాటుపడిన ఆ ప్రాణాలు.. ఛీత్కరింపులతో విలవిలలాడుతున్నాయి. కంటికి ధారగా విలపిస్తున్నాయి. కనిపించినవారినల్లా ఆదుకోండంటూ దీనంగా వేడుకుంటున్నాయి. బిడ్డా భారమయ్యామా? అంటూ మౌనంగా రోదిస్తున్నాయి. -పాల్వంచటౌన్

6


కుమారుడి ఇంటి ఎదుట దంపతుల బైఠాయింపు

ఆర్‌డబ్ల్యూఎస్‌లో ఉద్యోగోన్నతుల పండుగ

- 21మంది ఏఈలకు డీఈలుగా పదోన్నతులు
- ముగ్గురు డీఈలు బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

14

రెండు గోల్డ్‌మెడళ్లు సాధించా..

8 డాక్టర్ శ్రీరమణి, పశువైద్యాధికారి, తనికెళ్ల

● కొణిజర్ల



'ఎంసెట్‌లో మెడిసిన్, డెంటల్ రెండూ రాలేదు. అందుకే మాస్టర్ ఆఫ్ వెటర్నరీ సైన్సెస్ చేసి పశువుల డాక్టరయ్యా. టీచింగ్‌కు అవకాశం వచ్చినా వెళ్లలేదు. మూగజీవాలకు వైద్యంచేస్తున్న సమయంలో చాలా మంచి నిర్ణయం తీసుకున్నానని అనిపించింది..' అని వివరించారు గోల్డ్‌మెడలిస్ట్, కొణిజర్ల మండలం తనికెళ్ల పశువైద్యాధికారి కాంట్రగడ్డ శ్రీరమణి. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆమె తన స్వగతాన్ని వివరించారు. ఆ ముచ్చట మీకోసం..

పెళ్లి తర్వాతే ఉద్యోగమొచ్చింది...

మా సొంతూరు ఖమ్మం. నన్న గంగయ్య చౌదరి, అమ్మ వసుంధర. నాన్న ఎంహెచ్‌ఈవోగా రిటైరయ్యారు. అమ్మ గృహిణి. సోదరుడు అమెరికాలో స్థిరపడ్డారు. నాకు 1995లో ఆర్.శ్రీనివాసరావుతో వివాహమైంది. మాకు ఇద్దరు పిల్లలు. సాయిశ్రవంత్, మైత్రేష్. మా వారు పశుసంవర్ధక శాఖలో సహాయ సంచాలకుడిగా ఖమ్మంలో పని చేస్తున్నారు. నాకు వివాహమైన తర్వాత ఉన్నత చదువులు పూర్తిచేసి 1998లో ఉద్యోగం సాధించా..

'బంగారు' చదువులు...

చిన్నప్పటి నుంచి చదువుల్లో ఫస్టే. బీవీఎస్‌సీలో రెండు గోల్డ్‌మెడళ్లు సాధించి వర్సిటీ టాపర్‌గా నిలిచా. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ వర్సిటీ ఎంవీఎస్‌సీ సర్జరీ విభాగంలో గోల్డ్‌మెడల్ వచ్చింది. ఉద్యోగంలో కూడా 2007లో మరో మెడల్ సాధించా. 2009లో చింతకాని మండలంలో పని చేస్తున్నపుడు పనితీరుపై కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నా.

మొదటి సంతకం జ్ఞాపకముంది..

1998లో తనికెళ్లలో పోస్టింగ్ వచ్చింది. తొలిరోజు రిజిస్టర్‌లో సంతకం పెట్టిన క్షణాలు ఇంకా నా మదిలో ఉన్నాయి. ఐదేళ్లు పని చేశాక బదిలీపై చింతకాని మండలానికి వెళ్లా. అక్కడ మరో ఐదేళ్లు పనిచేసి బదిలీపై మళ్లీ తనికెళ్లకు వచ్చి... ఎనిమిదేళ్ల నుంచి ఇక్కడే పనిచేస్తున్నా.

తనికెళ్ల ఆడపడుచు..

తనికెళ్ల గ్రామస్థులు ఎంతో మంచోళ్లు. వాళ్లు నన్ను ఆప్యాయంగా.. ఆడపడుచులా చూసుకుంటారు. ఏ సమయంలో పశువులకు ఆపద వచ్చినా వెంటనే స్పందిస్తా.

నాన్న ప్రోత్సాహం

నన్ను డాక్టర్‌గా చూడాలన్నది నాన్న కోరిక. ఆయన ప్రోత్సాహంతోనే ఈ స్థాయికొచ్చా. పశువులకు వైద్య సేవలన్నా... గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయడమన్నా చాలా ఇష్టం.



ఖమ్మంలోని స్వామివారి ఆలయం

భక్తులపాలిట కొంగుబంగారంగా వెలుగొందుతూ నిత్య పూజలను అందుకుంటున్నాడు శ్రీలక్ష్మీ రంగనాథస్వామి. ఖమ్మం నగరంలోని పంపింగ్‌వెల్ రోడ్డులో రంగనాయక గుట్టపై కొలువుదీరి.. శేష తల్పముపై శయనించిన ఆ స్వామి భక్తులకు దర్శనమిస్తున్నారు.

- ఖమ్మం సాంస్కృతికం



శయన ముద్రలో దేవదేవుడు

భక్తుల కొంగు బంగారం

శ్రీలక్ష్మీ రంగనాథుడు

మూడు వందల ఏళ్ల చరిత్రగల కోవెల

శయన ముద్రలో అనుగ్రహించే స్వామివారు

ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఈ ఆలయంలో సుమారు మూడు వందల సంవత్సరాల నాటిది. స్వామివారు స్వయంభువుగా వెలిసినట్టు ప్రతీతి. పురాణాల ప్రకారం.. శ్రీరంగం (తిరుచ్చి- తమిళనాడు)లో వేంచేసి ఉన్న శ్రీరంగనాథుడు విహారయాత్రకు బయల్దేరాడు. ఖమ్మం చేరుకుని గుట్టపై గజవాహననాభి యుక్తుడై (ఏనుగుతో సహా) స్వయంభువుగా కొలువు దీరడంతో రంగనాయకుల గుట్టగా పేరువచ్చింది. గజము (ఏనుగు- కరి)తో సహా వెలిసినందున కరిగిరి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంగా పేరు పొందింది. మౌదగ్గల్య మహాముని కోరికమేరకు శ్రీరంగనాథుడు ఇక్కడి గుట్టపై వెలిసినట్టు తన పరివారంతో ఇక్కడ పూజించారని స్థల పురాణం - ఈస్తంభాద్రి నగరంలో ఈశాన్యముగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి (నర్సింహస్వామిగుట్ట) నైరుతిన లక్ష్మీ రంగనాథస్వామి (రంగనాయకుల గుట్ట) స్వయంబుగా కొలువుదీరినట్టు తెలుస్తుంది. ఖమ్మం జిల్లాలో ఉన్న ఏకైక అత్యంత పురాతన, ప్రాచీన ఆలయంగా పేరొందింది.

ఆదిశేషుడిపై ఠీవీగా..


శయన రూపంలో ఆది శేషుడిపై భక్తులను అనుగ్రహిస్తున్న ఈ రంగనాథుడి దర్శనం అద్వితీయం. శ్రీమహావిష్ణువు వెలియడం ప్రత్యేకంగా చెప్పవచ్చు. ఈ ఆలయం 1800 సంవత్సరానికి పూర్వమే చిన్న గోపురంతో ఉన్నట్టు తెలుస్తుంది. స్వామివారు దక్షిణంవైపు చూస్తూ పడమర వైపునకు నిద్రిస్తూ దర్శనమిస్తున్నారు. భక్తులు ఉత్తరదిక్కుగా దర్శనం చేసుకుంటున్నారు. స్వామివారు గజరాజుతో వేంచేసిన ఆనవాళ్లు నేటికీ దర్శనమిస్తున్నాయి. ఈ ఆలయంలో శ్రీకృష్ణ మందిరంను నిర్మించారు. ధనుర్మాస నెల రోజులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఉగాది, శ్రీరామనవమి, దసరా ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. కొండపై కొలువుదీరిన స్వామి దర్శనంకు నగరవాసులే గాక ఇతర ప్రాంతాల భక్తులు కూడా వస్తుంటారు. శ్రీలక్ష్మీ రంగనాథుని దర్శనం సర్వ కార్యాల సిద్ధిగా భక్తులు భావిస్తున్నారు.



స్వామివారి కల్యాణ దృశ్యం

బుద్ధం శరణం గచ్ఛామీ..

కొత్తగూడెం టౌన్, జనవరి 4: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ గుట్టపై ఒకటవ శతాబ్దపు ధార్మిక బౌద్ధ విగ్రహాలున్నాయి. టిబేటియన్లు ధ్యానం కోసం కారుకొండను సందర్శించి అక్కడ బుద్ధ విగ్రహాలను ఏర్పాటు చేసుకొని ధ్యానం చేసేవారని తెలుస్తోంది. అక్కడ వెలసిన వనదేవత సడాలమ్మకు భక్తులు నిత్య పూజలు చేస్తున్నారు.



బుద్ధుడి శిలావిగ్రహం



పవిత్రమైన పుట్ట



వనదేవత సడాలమ్మ విగ్రహం

సర్టిఫికెట్ల పరిశీలనకు ప్రత్యేక పోర్టల్

బోనకల్, జనవరి 4: నకిలీ డిగ్రీలను అరికట్టడానికి రాష్ట్ర ఉన్నత విద్యా మండలి దేశంలోనే తొలిసారిగా ఆన్‌లైన్ రికార్డ్ వెరిఫికేషన్ సర్వీస్‌ను ప్రారంభించింది. దీని ఆధారంగా ఆయా అభ్యర్థుల విద్యార్హతల (డిగ్రీ, మార్కులు, యూనివర్సిటీ వంటివి)కు సంబంధించిన అన్ని అంశాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పుడైనా క్షుణ్నంగా తనిఖీ చేయవచ్చు. ప్రస్తుతం ఇందులో 2011 - 2015 మధ్య వివరాలను అందుబాటులో ఉంచారు. జేఎన్‌టీయూ - హైదరాబాద్, ఉస్మానియా, కాకతీయ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలు, ఆర్జీయూకేటీ నుంచి అండర్ గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ప్రొఫెషనల్ కోర్సులను పూర్తి చేసిన వారి రికార్డులను నమోదు చేశారు. మిగతా విద్యా సంస్థలు, 2011కు ముందు మరో ఐదేళ్ల రికార్డులను నిక్షిప్తం చేసే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉంది. ఉన్నత విద్యా సంస్థలు / కంపెనీలు అడ్మిషన్స్ లేదా జాబ్స్ కోసం ఈ సమాచారాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా మార్క్స్, అంటెండెన్స్, డిగ్రీ వెరిఫికేషన్ వంటి సేవలను అందిస్తారు. ప్రస్తుతానికి మార్క్స్ వెరిఫికేషన్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. చదివిన వర్సిటీ, డిగ్రీ, హాల్‌టికెట్‌నెంబర్, కోర్సు చదివిన సంవత్సరం, పాసైన సంవత్సరం వంటి అంశాలను ఆన్‌లైన్‌లో ఉంచారు.



www.tsstudentverification.org

స్వచ్ఛంద విరమణకు పెన్షన్ అమ్ముకునే అవకాశం

బోనకల్, జనవరి 4: వలంటరీ రిటైర్‌మెంట్ పొందిన ఉపాధ్యాయులు తమ పెన్షన్‌లో 40శాతం అమ్ముకోనే విధంగా జీవో ఎంఎస్ 158, తేదీ. 16-09-1999 జారీచేశారు. 20సంవత్సరాల సర్వీసు నిండిన ఉద్యోగులు తమ కోరిక ప్రకారం రిటైరవ్వడానికి జీవో 88, తేదీ. 26-01-1980 జారీచేశారు. 20 సంవత్సరాలకు వలంటరీ రిటైర్మెంట్ కోరితే ఐదేళ్ల వేయిటేజీని కలిపి సర్వీస్ కాలానికి కలిపి పెన్షన్ నిర్ణయిస్తారు. జీవో ఎంఎస్ 62, తేదీ. 07-03-2014 ఉత్తర్వులు ప్రకారం ఖాతాదారుడు స్వచ్ఛంద పదవీ విరమణ, పదవీ విరమణ, అకాల మరణం లాంటి ఈ మూడు సందర్భాల్లో సీపీఎస్ ఖాతా నుంచి డబ్బును తిరిగి పొందొచ్చు. ఉద్యోగి పదవీ విరమణ పొందిన పుడు తన ఖాతాలో ఉన్న మొత్తం నుంచి 80శాతాన్ని నెలవారి పెన్షనుగా ఇవ్వడానికి ఏఎస్‌పీలో ఎంచుకున్న రకానికి చెందిన పెన్షన్ అందజేస్తారు. 20శాతం నిధిని చెల్లిస్తారు. అకాల మరణం పొందిన సందర్భంలో ఉద్యోగి ఖాతాలో ఉన్న మొత్తం (100శాతం) నిధిని నామినికి చెల్లిస్తారు.



విద్యుత్ కనెక్షన్లు కావాలి

- తహసీల్దార్ కార్యాలయం ఎదుట

కొమరారం రైతుల ఆందోళన

ఇల్లెందురూరల్,జనవరి4: వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రెండేళ్లుగా కొమరారం రైతులు అవస్థలుపడుతున్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో దశాబ్దాలుగా బోర్లు, బావులు ఉన్నా, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు లేక ఇబ్బందులుపడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్లుగా తహసీల్దార్, విద్యుత్ శాఖ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా తమకు రెవెన్యూ అధికారులు పహాణీలు ఇవ్వడంలేదని, విద్యుత్‌శాఖ అధికారులు నూతన కనెక్షన్లు మంజూరుచేయడంలేదని ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని గురువారం తహసీల్దార్ కార్యాలయంటెదుట కాంపాటి రుద్రయ్య, కాంపాటి జగ్గలు, సంజీవరావు, ఎలెందర్, శ్రీనివాస్, సత్యం, భూషణం, వెంకటయ్య, ప్రసాద్, సాయిలు, కిరణ్, ముత్తయ్య, మధు, చొప్పదండి బాలకృష్ణ, ముత్యాలు ఆవేదన వ్యక్తం చేశారు.

సీతారామ ప్రాజెక్టు స్థలపరిశీలన

- మ్యాపులు పరిశీలించిన అటవీఅధికారులు
- పలు సూచనలు చేసిన ఉన్నతాధికారులు

చంద్రుగొండ, జనవరి4: అటవీ ప్రాంతం నుంచి సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగే ప్రదేశాలను అటవీ ఉన్నతాధికారులు పరిశీలించారు. చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం బీటు పరిధిలోగల అటవీ ప్రాంతాన్ని గురువారం అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ అధికారులు పర్యటించారు. స్థానిక అటవీశాఖ అధికారులను అటవీ ప్రాంతం నుంచి కాల్వ నిర్మాణం జరిగే ప్రదేశాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో అడిషనల్ ప్రిన్సిపల్ సీసీఎఫ్‌లు ఎం.రాంగోపాలరెడ్డి, ఆర్. శోభ, జిల్లా సీసీఎఫ్ పీవీ. రాజారావు, డీఎఫ్ఓ రాంబాబు, ఎఫ్‌డీఓ ముకుందరెడ్డి, రేంజర్ రాముడు, ఇరిగేషన్ సీఈ వి. సుధాకర్, ఈఈ కే. సురేష్‌కుమార్, డీఈ రాంప్రసాద్ ఉన్నారు.



పోకలగూడెం అటవీ ప్రాంతంలో ప్రాజెక్ట్ కాల్వ మ్యాప్ చూస్తున్న అధికారులు

బాలాజీ ఆలయంలో పూజలు

అన్నపురెడ్డిపల్లి: స్థానిక బాలాజీ ఆలయంలో గురువారం అటవీశాఖ, ఇరిగేషన్‌శాఖల ఉన్నతాధికారులు ప్రత్యేక పూజలు చేశారు. సీతారామ ప్రాజెక్టు స్థల పరిశీలన అనంతరం వారు ఆలయాన్ని సందర్శించారు. ఆలయ మేనేజర్ రజనీకుమారి, పూజారులు అధికారులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం సన్మానించారు.

ప్రాజెక్ట్ పనులు వేగిరం చేయండి : కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4: సీతారామ ప్రాజెక్ట్ పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని, అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో సీతారామ ప్రాజెక్ట్ పనులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో గుర్రాయిగూడెం, పోకలగూడెం, మద్దుకూరు, గుంపెన తదితర గ్రామాల్లో భూసేకరణ త్వరితగతిన చేసేందుకు అధికారులు అంకితభావంతో పనిచేయాలన్నారు. జూలూరుపాడు మండలం గుండెపూడి, పాపకొల్లు గ్రామాల్లో భూసర్వే వేగవంతం చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులను ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ ఎం. రాంకిషన్, ఆర్డీవో ఎంవీ. రవీంద్రనాథ్, సీతారామ ప్రాజెక్ట్ ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ బాబురావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీరాములు, కుసుమకుమారి పాల్గొన్నారు.

మొక్కలు నాటడం బాధ్యత

- వనజీవి రామయ్య

బూర్గంపాడు, జనవరి4: కాలుష్యాన్ని నివారించుకోవాలంటే ప్రతీఒక్కరు తప్పనిసరిగా మొక్కలు నాటాలని, ఇది అందిరి భాధ్యత పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి.రామయ్య పేర్కొన్నారు. నేడు నాటిన మొక్కలు రాబోయే తరానికి కాలుష్య నివారణకు దోహద పడుతాయన్నారు. బూర్గంపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడావార్షికోత్సవం, విద్య వైజ్ఞానిక ప్రదర్శనను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ జహీర్‌ఆహ్మద్ ఆధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం.వెంకటేశ్వరు, వనజీవి రామయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన స్టాల్స్‌ను వారు ప్రారంభించారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. విద్యార్థి దశ నుంచే దీన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఇటువంటి సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆభినందనియమన్నారు. జిల్లాలోనే అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధిస్తూ మిగతా కళాశాలలకు బూర్గంపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆదర్శంగా ఉందన్నారు. అనంతరం కోటి మొక్కలు నాటిన వనజీవి.రామయ్యను సన్మానించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి గత ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్థులను ఆభినందించారు. క్రీడాలలో రాణించినవారికి బహుమతులు ఆందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సభ్యులు కైపు.రోశిరెడ్డి, జడ్పీటీసీ బట్టా.విజయగాంధీ, వ్యవసాయ మార్కెట్ కమీటీ చైర్మన్ విజయనిర్మల,నోడల్ ఆదికారిణి సావిత్రి,తహశీల్దార్ కె.వి.శ్రీనివాసరావు, ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఎసై సంతోష్‌కుమార్ పాల్గొన్నారు



ప్రదర్శన స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

పినపాక

ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్థులు

కరకగూడెం, డిసెంబరు 4: మండల పరిధిలోని భట్టుపల్లి పంచాయతీ వీరాపురం గ్రామం వాగు నుంచి గురువారం ఎటువంటి అనుమతులు లేకుండా డబుల్‌బెడ్‌రూంల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా తోలుకుంటూ లక్షలు గడిస్తున్నారని, అయినా అధికారులు స్పందించడం లేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారావు, కె.నర్సింహారావు, బుచ్చయ్య, నాగేశ్వరరావు, స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

సినిమాలు

మణుగూరు
- సత్యభాస్కర 2 కంట్రీస్
- సీతారామ ఎంసీఏ

పినపాక మండల అధికారుల సమాచారం

తహసీల్దార్:9652528386
ఎంపీడీవో : 9440906951
ఎంఈవో : 9959087110
సీఐ బయ్యారం : 9440795328
ఎస్ఐ, కరకగూడెం:9440904284
ఎస్ఐ బయ్యారం:9440904283
రేంజ్ అధికారి : 9440816277
విద్యుత్ ఏడీఈ : 9440811536
వెలుగు ఏపీఎం : 9704789715
సీడీపీవో : 7095556826
పీఆర్ ఏఈ : 9959156956
ఇరిగేషన్ ఏఈ : 9652177622
ఐటీడీఏ ఏఈ : 8142574999
వ్యవసాయాధికారి : 72888942

పింఛన్ కోసం వృద్ధుల పాట్లు

క్యూలో గంటలకొద్దీ ఎదురుచూపులు

నెట్‌వర్క్ సమస్యతో అవస్థలు



బ్యాంకు వద్ద..

మణుగూరురూరల్, జనవరి4: పెన్షన్ కోసం వృద్ధులు అగచాట్లు పడుతున్నారు. గంటల కొద్దీ బ్యాంకుల వద్ద, సేవా కేంద్రాల వద్ద క్యూలో నిలబడలేక యాతన పడుతున్నారు. నెట్ వర్కు సక్రమంగా పనిచేసిందా సరేసరి లేదంటే.. గంటల కొద్దీ వేచి ఉన్న శ్రమంతా వృధానే. తిరిగి మరుసటిరోజు మరల అవేతిప్పలు. వృద్దాప్య పెన్షన్ కోసం 60 ఏళ్ళు దాటిన



సెవా కేంద్రం వద్ద బారులు..

వారినుంచి మొదలుపెడితే 75 ఏళ్ళు దాటిన వారు ఉన్నారు. వృద్దాప్య పెన్షన్‌దారులతోపాటు, దివ్యాంగులు, వితంతు, ఒంటరి మహిళలు, విశ్రాంత ఉద్యోగులు సేవా కేంద్రాల్లోనే పైసలు తీసుకోవాలని బ్యాంకు అధికారులు కొత్తగా నిబంధనలు పెడుతున్నారని పెన్షన్ దారులు వాపోతున్నారు. దీంతో సేవా కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి.

గంటకొద్దీ క్యూలో..

మండలంలో ఎస్‌బీఐ పరిధిలో ఐదు సేవా సెంటర్‌లను ప్రారంభించినప్పటికీ అవస్థలు తీరడం లేదు. ఎస్‌బీఐ ఆధ్యర్యంలో సర్వీస్ పాయింట్లను ప్రారంభించినా ఒకరిద్దరు తప్ప మిగతా పాయింట్లలో ఎటువంటి లావాదేవీలు జరపడంలేదనే విమర్శలున్నాయి. నెట్‌వర్కు సహకరించకపోవడం వల్ల రోజుకు 20 మందికన్న ఎక్కువగా ఇవ్వలేకపోతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు. దీని వలన సమయం వృధా అవడంతోపాటు వేరే పనులేమి చేసుకోవడం కుదరడం లేదని నిర్వాహకులు అంటున్నారు. పెన్షన్ కోసం గంటల కోద్దీ క్యూలో నిలబడలేకపోతున్నామని వృద్ధులు వాపోతున్నారు. వివిధ రకాల సమస్యలతో తమకు పెన్షన్ అందడంలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోతున్నారు.

'పశువులకు టీకాలు వేయించాలి'



టీకాలు వేస్తున్న దృశ్యం

కరకగూడెం, డిసెంబరు 4: పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పక వేయించాలని కరకగూడెం మండల పశువైద్యాధికారి రాధాకృష్ణ కోరారు. గురువారం సీతారామపురం గ్రామంలో 589 మంది పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో లైవ్‌స్టార్ అసిస్టెంటు రామ్మోహన్, సోయం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు భూమిపూజ

కరకగూడెం, డిసెంబరు 4: కరకగూడెం మండల కేంద్రంలో శ్మశాన వాటిక నిర్మాణానికి గురువారం సర్పంచ్ వట్టం సమ్మక్క భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోగు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ మండల కార్యదర్శి సురేష్ పాల్గొన్నారు.

ఆదివాసీల ప్రదర్శన

గుండాల, జనవరి 4: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఆదివాసీలు గురువారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర నాయకుడు కొడెం వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, సుధీర్, రమేష్, ఏటీఎఫ్ జిల్లా కార్యదర్శి కల్తి భాస్కర్ పాల్గొన్నారు.

సంతానలక్ష్మిగా నాగులమ్మ తల్లి



ఆళ్లపల్లి, జనవరి4: మండలంలోని మర్కోడు గ్రామ పొలిమేరలో గల నాగులమ్మ తల్లి సంతాన లక్ష్మీగా భక్తుల పూజలందుకుంటోంది. మర్కోడు పంచాయితీలోని సుద్దరేవు గ్రామంలో కోరం ముత్తయ్య అనే వ్యక్తి తన ఇంట్లో నాగదేవతను కొలిచేవాడు. ముత్తయ్య తదనంతరం ఆయన కుటుంబం ఆ గ్రామాన్ని వదిలి మర్కోడుకు తమ నివాసాన్ని మార్చారు. దాంతో అక్కడ నాగదేవతకు పూజలు ఆగిపోయాయి. కొంతకాలానికి ముత్తయ్య కుటుంబంలో కష్టాలు ప్రారంభమయ్యాయి. నాగదేవతకు పూజలు చేయకపోవడం వల్లనే కష్టాలు వచ్చాయని భావించిన ముత్తయ్య మనువడు నారాయణ తిరిగి నాగదేవతకు పూజలు ప్రారంభించారు. దీంతో నారాయణ దంపతులకు సంతానం కలిగి కష్టాలు తొలగాయి. గ్రామ శివారులో ఉన్న వాళ్ల పొలంలో నాగదేవతను ప్రతిష్టించుకోని పూజలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలో ముప్పారాపు రమణ, నర్సింహులు తమకు సంతానం కలగాలని మొక్కుకున్నారు. వారికి పిల్లలు పుట్టడంతో భక్తుల్లో నాగదేవతపై నమ్మకం పెరిగింది. ఆనాటి నుంచి సంతాన లక్ష్మిగా పూజలందుకుంటోంది.

కేసీఆర్ కిట్ల పంపిణీ



కిట్లు అందజేస్తున్న వైద్యాధికారి

పినపాక, జనవరి4: ప్రభుత్వ వైద్యశాలలో డెలివరి అయిన మహిళలకు గురువారం పినపాక ప్రభుత్వ ఆస్పత్రి వైద్యాధికారి సుధీర్ నాయక్ కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకోసం ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మొబైల్ టీం వైద్యాధికారి శ్రీదర్, హెచ్‌ఈవో వీరస్వామి, హెల్త్ అసిస్టెంట్ వెంకట్, ప్రవీణ్, ఏఎన్‌ఎంలు ఆశ, సరస్వతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి: బీజేవైఎం

అశ్వాపురం జనవరి4: అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలను పరిష్కరించాలని బీజెవైఎం జిల్లా అధ్యక్షుడు తారా ప్రసాద్ డిమాండ్ చేశారు. గురువారం బీజే వైఎం బృందం కళాశాలను సందర్శించి.. సమస్యలు తెలు సుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కళాశాలలో నెలకొన్న సమస్యలతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజెవైఎం జిల్లా కార్యదర్శి అయిలయ్య, మండల అధ్యక్షుడు తేజ్ కుమార్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ సబ్ జూనియర్స్ జిల్లా జట్టు ఎంపిక

చుంచుపల్లి, జనవరి4: అథ్లెటిక్స్ సబ్ జూనియర్ జిల్లా జట్టు కోసం చుంచుపల్లి మండలంలోగల రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా మైదానంలో ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి జీఎం రమణమూర్తి, టూ టౌన్ సీఐ శ్రీనివాస్ మాట్లాడారు. పోటీల్లో విశేష ప్రతిభ చాటాలని కోరారు. కోలిండియా, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు జయశంకర్ మై దానం వేదిక వేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిల్లా అథ్లె టిక్స్ అసోసియేషన్ ప్రతినిధి మహిధర్ పర్యవేక్షణలో ఎంపి కలు జరిగాయి. ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 350 మంది అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. భారీ స్పందన లభించింది. బాలుర, బాలికల విభా గంలో 22మందిని ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడా కారులు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం షాలెం రాజు, డిప్యూటీ జీఎం డి. సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ బాలికల జట్టు : మేఘన, శివాని (పాల్వంచ), నవ్య (ములకలపల్లి), బి. హారిక (భద్రాచలం), ఎ. వందన (కొత్తగూడెం), కే. దీక్షిత సాయి (మణుగూరు), శ్రీ దీపిక (మణుగూరు), ప్రదిత (అశ్వాపురం), అమృత వర్షిణి (పీవీసీ), లిఖిత జ్వాల (ఇల్లెందు), సింధు (కొత్తగూడెం) ఉన్నారు.

బాలుర జట్టు: లిఖిత్ (భద్రాచలం), టీ. సురేష్, రవి (అన్నపురెడ్డిపల్లి), సాహిల్, సమీర్ అహ్మద్, ఫరహాన్, రాజారత్నం, ఛత్రపతినాథ్ (కొత్తగూడెం), ప్రణయ్ నాయక్ (పాల్వంచ), రాజేష్, సాయి (పార్నలగండి) ఎంపికయ్యారు. వీరిని పలువురు అభినందించారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

చెక్కుల అందజేత కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వాపురం జనవరి4: ఎస్సీ కార్పోరేషన్ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగ పర్చుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అశ్వాపురం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు తాము తీసుకున్న రుణాలతో స్వయం సమృద్ధి సాధించు కోవాలన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. అనేక రకాల సంక్షేమ పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలు స్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. కాగా 15 మంది లబ్ధిదారులకు రూ. 15లక్షల చెక్‌లను అందజేశారు. కార్యక్రమంలో అశ్వాపురం జడ్పీటీసీ సభ్యురాలు తోకల లత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పులిరాజు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కందుల కృష్ణార్జున్, నాయకులు జాలె రామకృష్ణారెడ్డి,లక్ష్మారెడ్డి, అనీల్, చందూనాయక్, నయూం తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

'లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి'

దుమ్ముగూడెం జనవరి 4: రాష్ట్ర వ్యాప్తంగా లంబాడాలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలని ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఆదినారాయణ డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఏజెన్సీలో లంబాడాలకు కులధ్రువీకరణ ఇవ్వకూడదని, ఇక్కడి నుంచి లంబాడా ఉద్యోగులను బదిలీ చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, దశరధం, జయబాబు, నాగేశ్వరావు పాల్గొన్నారు.

సినిమాలు

భద్రాచలం

- ఉదయభాస్కర్ మిడిల్ క్లాస్ అబ్బాయి
- విజయభాస్కర్ హలో
- గోపాలకృష్ణ టైగర్ జిందాబాయి
- శివం (సారపాక) రోమియో జూలియట్

దుమ్ముగూడెం అధికారుల సమాచారం

తహసీల్దార్	: 7680026361
ఎంపీడీఓ	: 9440906956
ఎస్ఐ	: 9440795307
ఎంఈఓ	: 9912170410
రేంజిఅధికారి	: 9440810347
విద్యుత్‌శాఖ ఏఈ	: 9440811554
మండల ఏఓ	: 7288894265
పీఆర్ జేఈ	: 9440564966
ఈఓఆర్డీ	: 9492091891
ఎక్సైజు సీఐ	: 9440902683
వెటర్నరీ వైద్యుడు	: 9704068729
దుమ్ముగూడెం పీహెచ్‌సీ	: 9989027131
నరసాపురం పీహెచ్‌సీ	: 8977425496
పర్ణశాల పీహెచ్‌సీ	: 9963300896
తాలిపేరు డీఈ	: 7075238444
ఇరిగేషన్ ఏఈ	: 9100040649
టెలికాం ఏఈ	: 9441558855

గోరింటాకు తోటపై.. నిర్లక్ష్యం..

జీసీసీకి అమ్మాలన్న యోచనలో సాగు

అధికారులు పట్టించుకోక ఎండిపోతున్న వైనం


గోరింటాకు తోట

చర్ల, జనవరి 3: గోరింటాకుకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. గోరింటాకుకు మార్కెట్‌లో కూడా అంతే డిమాండ్ ఉంది. సుమారు 15 ఏళ్ల క్రితం చర్ల అటవీ శాఖ అధికారులు జీసీసీ ద్వారా ఆకు అమ్మకాలు చేయాలని గోరింటాకు తోటను పెంచారు. నేడు ఆ తోట కళతప్పింది. కనీసం చెట్లకు నీరు కూడా పోయక పోవడంతో చెట్లు ఎండిపోతున్నాయి. చాలా వరకు చెట్లు చనిపోయాయి. చిన్నపాటి తోటను పెంచలేని వారు అడవులను ఎలా కాపాడుతారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.


ఎండిపోతున్న చెట్లు

15 ఏళ్ల క్రితం తోట పెంపకం

మార్కెట్‌లో గోరింటాకుకు భారీ డిమాండ్ ఉంది. అలాంటి గోరింటాకుని కోసి జీసీసీ ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేసి అమ్మకాలు జరపాలని 15 ఏళ్ల క్రితం లెలిన్ కాలనీ శివారులో అటవీ శాఖ అధికారులు సుమారు ఎకరం స్థలంలో గోరింటాకు తోటను పెంచారు. సమారు అప్పట్లో 15 వేలు ఖర్చు చేశారు. మొదట్లో అధికారులు తోట విషయంలో జాగ్రత్తలు తీసుకుని పెంచుతూ వచ్చారు. కాలం క్రమంలో అధికారులు మారడంతో తోటను పట్టించుకునే వారే కరువయ్యారు. ఎకరం స్థలంలో తోటను సాగు చేస్తే నేడు అధికాస్త సగానికి పడిపోయింది. చెట్లు కూడా ఎక్కడికక్కడ చనిపోతున్నాయి. తోట కూడా పూర్తిగా దెబ్బతింది.

తోట ఉందని కూడా తెలియదు

తోటను సాగు చేసిన అధికారులు ఒక్కసారి కూడా గోరింటాకుని కోసి అమ్మకాలు జరపలేదు. కనీసం గిరిజనులకు ఉపాధి చూపలేక పోయారు. లెనిన్ కాలనీలో గోరింటాకు తోట ఉందని చర్ల మండలంలోని చాలా మందికి తెలియ జేయలేక పోయారు. దీంతో అనేక మంది మహిళలు చైనా కోన్ లను ఆశ్రయిస్తున్నారు. కొంత మంది అనారోగ్యం బారిన పడుతున్నారు. తోట ఉందని తెలిస్తే చాలా మంది గోరింటాకుని తయారు చేసుకుని వాడుకునే అవకాశం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటి కైనా అధికారులు తోటను పరిరక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

గిరిజన సంఘాల భారీ ర్యాలీ


ర్యాలీ దృశ్యం

చర్ల, జనవరి 4: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ, ఏఎస్ఎఫ్, ఏటీఎఫ్ గిరిజన సంఘాల నాయకులు గురువారం చర్లలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ లంబాడాల వల్ల గిరిజనులు ఉపాధి కోల్పోతున్నారని అన్నారు. గిరిజనులకు న్యాయం జరిగేంత వరకూ ఉద్యమం ఆగదని హెచ్చరించారు. అనంతరం చర్ల తాహసీల్ధార్ కార్యాలయాన్ని మట్టడించారు. ఈ ర్యాలీలో కణితి తిరుపతి రావు, తాటి రామకృష్ణ, కల్లూరి హరికృష్ణ, ఆలం సతీష్, పోలం సాగర్, కుర్ల రాము, పూజారి లక్ష్మినారాయణ, పర్శిక నాగేశ్వరావు, పూనెం పాపా రావు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక అలంకరణ

భద్రాచలం, జనవరి 4: జూనియర్ కాలేజీ సెంటర్లోని సాయిబాబా మందిరంలో గురువారం బాబాను పూలతో ప్రత్యేక అలంకరించారు. నూతన సంవత్సరం తొలి గురువారం పురస్కరించుకొని బాబాకు బంతిపూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అశ్వారావుపేట ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు సాయిబాబా మందిరాన్ని సందర్శించి పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మాగంటి సూర్యం, ప్రధాన కార్యదర్శి కోనేరు కృష్ణారావు, సహాయ కార్యదర్శి చారుగుళ్ల సుబ్రహ్మణ్యం, సభ్యులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

భద్రాచలం, జనవరి 4: భద్రాచలం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్‌పాస్ మేళా బూర్గంపాడు, లక్ష్మీనగరం, చర్ల గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు భద్రాచలం డిపో మేనేజరు నర్సింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. 8న బూర్గంపాడులో, 9న లక్ష్మీనగరంలో, 10న చర్లలో మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని వెలుగు కార్యాలయాల్లో ఈ శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

భవనాన్ని వినియోగంలోకి తెస్తాం

8 ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పులిరాజు


భవనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

అశ్వాపురం జనవరి 4: అశ్వాపురంలో నిరుపయోగంగా ఉన్న షెడ్యూల్ కులాల సహకార భవనాన్ని వినియోగంలోకి తెస్తామని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పులిరాజు అన్నారు. గురువారం అశ్వాపురం వచ్చిన ఆయన శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. నివేదికను ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌కు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.శ్రీదేవి, ఈవోఆర్‌డీ కె.ఈదయ్య, కుల సంఘాల నాయకులు గద్దల నాగేశ్వరరావు, సంసోన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కాకతీయుల కాలం నాటి ఉమారామలింగేశ్వర స్వామి

చర్ల: పాత చర్లలోని ఉమారామలింగేశ్వర స్వామికి విశేష ప్రాముఖ్యత ఉంది. ఈ ఆలయాన్ని కాకతీయ రాజులు 16వ శతాబ్ధంలో నిర్మించారు. కాలక్రమేనా ఆలయం పగుళ్లు తేలడంతో ఆలయ కమిటీ సభ్యులు నూతన ఆలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయంలో కోరిన కోర్కెలు నేరవేరుతాయని భక్తులు నమ్ముతారు. నిత్యం చర్ల మండలం నుంచి అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారు. అలాగే ఈ ఆలయం పరిసరప్రాంతాల్లో కాకతీయరాజులు నిర్మించిన చెరువు, పెద్ద, పెద్ద కోటలు ఉన్నాయి. కాగా చెరువు, కోటలు కూడా ఈ ఉమారామలింగేశ్వర స్వామి వారి ఆలయానికి చెందినవే కావడం విశేషం.



న్యాయవాది మృతికి 'బార్' సంతాపం

భద్రాచలం, జనవరి 4: సీనియర్ న్యాయవాది పీఎల్‌వీఎస్‌ఎన్ మూర్తి అకాల మరణం పట్ల భద్రాచలం బార్ అసోసియేష్ సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గురువారం కోర్టు విధులను బహిష్కరించి సంతాపం తెలిపారు. సంతాప సభలో భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కేకేవీ బుల్లికృష్ణ మాట్లాడుతూ మూర్తి సేవలను కొనియాడారు. సమావేశంలో బార్ అధ్యక్షుడు వసంతరావు, న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, టి.చైతన్య, రామ్మోహన్, పీవీ కృష్ణమాచారి, శ్రీనివాసరావు, పి.రవివర్మ, కె. ప్రకాష్, అంబేద్కర్, ఎం.కిషోర్ పాల్గొన్నారు.

రామయ్యకు పట్టాభిషేకం

భద్రాచలం, జనవరి 4: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి గురువారం పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి తొలుత నిత్య కల్యాణం నిర్వహించారు. స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా తొలుత సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణ దారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యదారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సమయంలో ముందుగా విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కలశావాహన, శ్రీరామ పట్టాభిషేక ఘట్ట ప్రవచనం, కిరీటధారణ, ప్రోక్షణ నిర్వహించారు.

శ్రీకృష్ణ ఆలయంలో రాపత్తు సేవ

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లో భాగంగా గురువారం శ్రీకృష్ణ ఆలయంలో రాపత్తు సేవ నిర్వహించారు. తొలుత స్వామి వారిని రామాలయంలో అందంగా అలంకరించి తిరువీధి సేవ నిర్వహిస్తూ మండపానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.


పట్టాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

బిడ్డా... భారమయ్యామా?

- దయనీయస్థితిలో వృద్ధ దంపతులు
- ఇంటి ఎదుట నిరసన
- వేధించలేదు: కుమారుడు


నిరసన తెలుపుతున్న వృద్ధ దంపతులు

పాల్వంచ టౌన్, జనవరి 4: నవమాసాలు మోసి కని పెంచారు. ప్రయోజకుడిని చేశారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండాల్సింది పోయి అమానవీయంగా ప్రవర్తించాడు ఆ కుమారుడు. ఏకంగా ఇంటి నుంచి గెంటేశాడు. పాల్వంచ పట్టణం గట్టాయిగూడేనికి చెందిన పమ్మి సుదర్శనాచారి, స్వరాజ్యలక్ష్మి దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తెల పెళ్లి చేశారు. కుమారుడు ప్రేమ వివాహం చేసుకుని వేరే కాపురం పెట్టాడు. సుదర్శనాచారి కేటీపీఎస్‌లో ఫోర్‌మన్‌గా పనిచేసి పదవీ విరమణ పొందాడు. సతీష్‌ను ఆర్థిక సమస్యలు చుట్టుముట్టడంతో తండ్రి చెంతకు చేరాడు. భార్యతో సహ వచ్చాడు. ఈనేపథ్యంలో పదవీ విరమణ సొమ్ముతో ఓ దుకాణం పెట్టించాడు. మొదట్లో సతీష్ ఆయన భార్య సుదర్శనాచారి, స్వరాజ్యలక్ష్మితో బాగానే ఉండేవారు. తర్వాత సూటిపోటి మాటలతో వేధించేవారు. కొన్నాళ్ల భరించిన ఆ వృద్ధదంపతులు ఇల్లు వదిలి బంధువుల ఇళ్లకు వెళ్లారు. ఇలా రెండు సంవత్సరాలు గడిపారు. గతంలో స్వరాజ్యలక్ష్మికి మూడుసార్లు హృద్రోగానికి సంబంధించి శస్త్రచికిత్సలు జరిగాయి. సుదర్శనాచారి మధుమేహంతో బాధపడుతున్నాడు. బంధువుల ఇళ్లల్లో ఉండలేక గురువారం సొంతింటికి వచ్చారు. విషయం తెలుసుకున్న కుమారుడు ఇంటికి తాళం వేశాడు. ఇంట్లోకి వెళ్లే ప్రయత్నం చేసినా రానీయలేదు. దీంతో సుదర్శనాచారి,రాజ్యలక్ష్మి ఇంటి ఎదుట నిరసనకు దిగారు. ఈక్రమంలో సీఐ, కులపెద్దలు సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. ఈనెల19న ఇల్లు అప్పగించేలా అంగీకరించటంతో వారు శాంతించారు.

ఇబ్బంది పెట్టలేదు : కుమారుడు సతీష్

'నేను నా భార్య మా అమ్మానాన్నల ఇంట్లో ఉంటున్నాం. మేం వారిని ఇబ్బంది పెట్టలేదు. వారే బంధువుల ఇళ్లకు వెళ్లారు. గురువారం వారు వస్తున్న విషయం మాకు తెలియదు. కొత్త ఇల్లు దొరకగానే ప్రస్తుతం మా అమ్మానాన్నల ఇంటిని ఖాళీచేస్తాం.

కరెంట్‌కాటుకు యువరైతు బలి

- మరో ఇద్దరికి గాయాలు
- ఇదే కుటుంబంలో మూడునెలల్లో ఇద్దరి మృతి

ఏన్కూరు, జనవరి 4: విద్యుదాఘాతం కారణంగా ఓ యువరైతు మృతిచెందాడు. ఈ సంఘటన ఏన్కూర్ మండల పరిధిలో జరిగింది. ఇమామ్‌నగర్ గ్రామానికి చెందిన లకావత్ సంతోష్(24) వ్యవసాయం జీవనాధారంగా జీవిస్తున్నాడు. గురువారం గ్రామానికి సమీపంలోని తమ పొలంలో విద్యుత్‌మోటారు చెడిపోయింది. దాన్ని బాగుచేసేందుకు మెకానిక్ నవీన్, సంతోష్, ఉపేందర్ కలిసి పొలం దగ్గరకు వెళ్లారు. అక్కడ మోటారు బాగుచేశారు. ఆతర్వాత విద్యుత్‌మోటారుతో పైపులు దించేటప్పుడు పక్కనే ఉన్న 11కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌కు పైపు తగిలి విద్యుత్‌షాక్‌కు గురయ్యారు. ఈముగ్గురిని ఏన్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. అందులో సంతోష్ పరిస్థితి విషమించటంతో 108వాహనం ద్వారా ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. నవీన్, ఉపేందర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కాగా వారిని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. సంతోష్ హైదరాబాద్‌లో ఐటీఐ పూర్తి చేశాడు. గత ఏడాది నుంచి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నాడు. ఖాళీగా ఉండకుండా ఏడాది నుంచి వ్యవసాయం చేస్తున్నాడు. ఊహించని పరిస్థితుల్లో చేతికొచ్చిన కొడుకు మృత్యువాతపడటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతదేహంపై పడి కుటుంబసభ్యులు రోదిస్తున్న తీరు హృదయవిదారకరంగా మారింది.


సంఘటన స్థలం ఇదే


సంతోష్(ఫైల్)

కుటుంబాన్ని వెంటాడుతున్న ప్రమాదాలు

ఇదిలా ఉండగా ఇదే కుటుంబానికి చెందిన ఇద్దరు మూడునెలల క్రితం జూలూరుపాడు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.ఈ సంఘటన మరువక ముందే ఆ కుటుంబంలో మరో యువకుడు విద్యుదాఘాతంతో మృతిచెందటంతో ఇమామ్‌నగర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

లారీ ఢీ.. యువకుడి దుర్మరణం


ప్రేమ్‌కుమార్ (ఫైల్)

కామేపల్లి, జనవరి4: అతివేగంతో లారీ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని గోవిందా్రల గ్రామంలో డోర్నకల్-కొత్తలింగాల ప్రధాన రహదారిపై గురువారం జరిగింది. గోవింద్రాల గ్రామానికి చెందిన హట్కర్ ప్రేమ్‌కుమార్(21) ద్విచక్ర వాహనంపై చేనుకు వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తుండగా గ్రామ చివరిలో డోర్నకల్ నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో ప్రేమ్‌కుమార్ తలకు బలమైన గాయం కావటంలో అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడి తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ బానోతు శ్రీనుపై కేసునమోదు చేసినట్లు కామేపల్లి ఎస్ఐ రంజిత్‌కుమార్ తెలిపారు.

పాల్వంచలో మహిళ హత్య

- కోడలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



దుర్గమ్మ మృతదేహం, భాగ్యరాణిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పాల్వంచ రూరల్, జనవరి 4: పాల్వంచ మున్సిపాలిటీలోని వెంకటేశ్వరహిల్స్ కాలనీలో ఓమహిళ హత్యకు గురైంది. ఈ సంఘటన గురువారం జరిగింది. వెంకటేశ్వర హిల్స్ కాలనీలో నివాసముంటున్న బూర్గుల దుర్గమ్మ(55) కేటీపీఎస్‌లో గల టెలిఫోన్ ఎక్సేంజ్‌లో క్యాజువల్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నారు. ఆమెకు కుమారుడు రాజేష్, కోడలు భాగ్యరాణి ఉన్నారు. వీరంతా కలిసే ఉంటున్నారు. కొడుకు రాజేష్ కేటీపీఎస్‌లో కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. భాగ్యరాణికి దుర్గమ్మకు మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో దుర్గమ్మ గురువారం హత్యకు గురైంది. కుమారుడు రాజేష్ వచ్చి తల్లి హత్యను తెలుసుకొని పోలీసులకు సమాచారం అందించారు. ఈ హత్యపై కోడలు భాగ్యారాణిపై అనుమానం ఉండటంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. సీఐ రాఘవేందర్ రావు కేసు నమోదు చేశారు.

ఏసీబీ వలలో అవినీతిచేప


అధికారులకు చిక్కిన ఏసుపాదం

ఖమ్మం క్రైం, జనవరి 4:ఖమ్మం సర్కిల్-2 లేబర్ ఆఫీసర్ అంబటి ఏసుపాదం రెండు వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికాడు. ట్రావెల్స్‌సంస్థ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి శ్రీనివాస ట్రావెల్స్‌కు చెందిన బానోత్ శ్రీనివాసరావు నుంచి లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఈక్రమంలో గురువారం లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ సత్యనారాయణ అదుపులోకి తీసుకున్నారు. తాజా ప్రభుత్వ నిబంధనల ప్రకారం కార్లు తదితర వాహనాల రిజిస్ట్రేషన్‌కు లేబర్ అధికారి తనిఖీచేసి సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంది. ఇందుకోసం లేబర్ అధికారి ఏసుపాదం మూడువేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆయన ఏసీబీని ఆశ్రయించారు.

గ్రావెల్ తవ్వకాలను అడ్డుకున్న అధికారులు

చర్ల, జనవరి 4: మండల పరిధిలోని దేవానగరం సమీప గుట్టనుంచి కొత్తపల్లి ఇసుక ర్యాంప్ వరకు గ్రావెల్ తరలింపును చర్ల అటవీశాఖ అధికారులు గురువారం అడ్డుకున్నారు. కొత్తపల్లి ఇసుక ర్యాంపు రహదారి నిర్మాణానికి కొంతమంది దేవానగరం సమీపంలోని ప్రభుత్వ గుట్టను జేసీబీ సహాయంతో తవ్వుతున్నాడు. కొద్ది రోజుల క్రితం ఆ గుట్టను రెవిన్యూ అధికారులు అటవీశాఖకు అప్పగించారు. ఇదే క్రమంలో చర్ల రేంజ్ అధికారి బస్నీలాల్‌కు ఈ తవ్వకాలపైఫిర్యాదులు అందాయి. దీంతో ఆయన ఆదేశాల ప్రకారం చర్ల డీఆర్‌వో కనకమ్మ, సిబ్బంది కలిసి తవ్వకాలను నిలుపుదల చేశారు. కొత్తగూడెం గనుల భూగర్భ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చిన కొన్ని అనుమతి పత్రాలను తవ్వకందారులు అధికారులకు చూపించారు. చర్ల తాహసీల్దార్, రేంజి అధికారికి వాటిని చూపించి వారి అనుమతితోనే తవ్వకాలు జరపాలని డీఆర్‌వో హెచ్చరించి, తవ్వకాలను నిలుపుదల చేశారు.

కిరోసిన్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య

బూర్గంపాడు,జనవరి4: కిరోసిన్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బుధవారం అర్ధరాత్రి సమయంలో చోటుచేసుకుంది. బూర్గంపాడు మండలకేంద్రానికి చెందిన చిన్నబత్తిని.బాలరాజు(40) పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల మద్యానికి బానిసయ్యాడు. ఈక్రమంలో బూర్గంపాడులోని మైనారిటీ పాఠశాల సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకున్నాడు. శరీరం పూర్తిగా కాలిపోవడంతో పరిస్థితి విషమించి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య కళావతి, కూతురు ప్రవీణ ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు బూర్గంపాడు ఎస్ఐ సంతోష్‌కుమార్ కేసు నమోదు చేశారు.

మైనర్‌పై లైంగికదాడి: కేసు నమోదు

అశ్వారావుపేట రూరల్, జనవరి 4: బాలికపై లైంగికదాడి ఘటనలో ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సీఐ అబ్బయ్య తెలిపారు. ఈనెల 2న అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం గ్రామానికి చెందిన బాలికలు(కవల పిల్లలు) ఇంట్లో ఉన్నారు. దమ్మపేటకు చెందిన పి.వెంకటేశ్వరరావు అనే వ్యక్తి ఇంటికి వచ్చి మంచినీళ్లు కావాలని అడిగాడు. ఈక్రమంలో ఓ బాలికపై లైంగికదాడి చేశాడు. బాధితురాలు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో వెంకటేశ్వరరావుపై సీఐ అబ్బయ్య కేసు నమోదు చేశారు.

పెళ్లికి అంగీకరించిన ప్రియుడు

- ప్రేమికుల కుటుంబాలకు ఆళ్లపల్లి ఎస్ఐ కౌన్సెలింగ్

ఆళ్లపల్లి, జనవరి 4: ప్రేమించి పెళ్లికి నిరాకరించిన ఘటనలో కథ సుఖాంతమైంది. పెళ్లికి ఆ యువకుడు అంగీకరించటంతో వివాదం సద్దుమణిగింది.ఆళ్లపల్లి మండలంలోని మైలారం గ్రామంలో రెండోరోజూ సమ్మక్క ప్రియుడి ఇంటి ఎదుట ఆందోళన చేసింది. ఈ ఘటనపై బుధవారం ఫిర్యాదు తీసుకున్న ఆళ్లపల్లి ఎస్ఐ మేకల కుమారస్వామి ఇరు కుటుంబాల పెద్దలకు,రాజబాబుకు కౌన్సెలింగ్ ఇచ్చారు. దీంతో రాజబాబు, ఆ యువతిని పెళ్లి చేసుకునేందుకు అంగీకరించాడు. ప్రియుడి తల్లిదండ్రులు పెళ్లికి ఒప్పుకోలేదని ఆళ్లపల్లి ఎస్ఐ కుమారస్వామి చెప్పారు. మళ్లీ శుక్రవారం కౌన్సెలింగ్ ఇస్తామన్నారు.

సెల్‌ఫోన్ల చోరీ ముఠా అరెస్ట్

ఖమ్మంక్రైం, జనవరి4: సెల్‌ఫోన్లు చోరీ చేసే ముఠాను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.ఆరులక్షలు విలువ చేసే 63 సెల్‌ఫోన్లు, రూ1.90లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కొద్ది రోజుల క్రితం మయూరి సెంటర్‌లోని కొరియర్ సంస్థకు హైదరాబాద్ నుంచి సెల్ ఫోన్లు దిగుమతి అవుతున్నాయి. వీటిని ఆ ముఠా సభ్యులు కాజేశారు. నిందితులు రైల్వేస్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం రావటంతో టూటౌన్ సీఐ రాజిరెడ్డి అదుపులోకి తీసుకున్నారు.మహబూబాబాద్‌కు చెందిన బానోత్ రవీందర్, మహబూబ్‌నగర్ జిల్లా కేతేపల్లికి చెందిన నంగిన మెని శివరాములు, ఈ దొంగతనానికి పాల్పడ్డారు.

ఇల్లెందులో ఇంటర్ విద్యార్థిని కిడ్నాప్

ఇల్లెందుటౌన్, జనవరి4: ఇల్లెందు జగదాంబ సెంటర్ సమీపంలోగల కాకతీయనగర్ కాలిమిచింత వద్ద ఇంటర్ విద్యార్థిని దుండగులు కిడ్నాప్ చేశారు. ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆటోలో వచ్చి లాక్కెళ్లారు. మోటార్ సైకిల్‌పై వస్తున్న ఓ యువకుడు ఇది గమనించాడు. ఎవరని ప్రశ్నించే సమయంలోనే ఆటో ఇక్కడి నుంచి వెళ్లిపోయింది. బాధితురాలు పట్టణంలోని ఒక ప్రవేట్ కళాశాలలో ఇంటర్ చదువుతోందని కాకతీయనగర్ మహిళలు పేర్కొన్నారు. సంఘటన సమాచారం అందుకున్న పోలీసులు నెం. 2 బస్తీ, కాకతీయనగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..



● భద్రాచలం రామయ్య

తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	11
వందగదుల సదనం	62	32
శ్రీరామ సదనం	18	06
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	13

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20



● జమలాపురం వెంకన్న

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	08

నిత్య పూజలు

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

సంప్రదించాల్సిన నెం: 08749-279855 ● ఈవో రమణమూర్తి: 9491000705 ● ప్రధానార్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 9989507300

మళ్లీ ఆందోళనబాటలో అర్చకోద్యోగులు

- ప్రభుత్వ తీరుపై అగ్గిమీద గుగ్గిలం!
- ఆలయాల్లో అర్జిత సేవల నిలిపివేతకు నిర్ణయం
- రేపు ఖమ్మంలో రాష్ట్రస్థాయి అత్యవసర సమావేశం

ఖమ్మం సాంస్కృతికం, జనవరి 4: రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు దేవాదాయ శాఖ అధికారులపై అగ్గిమీద గుగ్గిలమవుతున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 జనవరి నాటి వరకు పనిచేస్తున్న అర్చక ఉద్యోగులు 5,645 మందికి ట్రెజరీ జీతాలు ఇచ్చేందుకు జీవోను జారీచేశారు. కానీ జనవరి ఒకటిన రాష్ట్రంలోని ఆలయాల్లో పనిచేస్తున్న అర్చక ఉద్యోగులకు కేవలం 738 మందికే ట్రెజరీ ద్వారా సగం జీతాలు ఇచ్చి మిగిలిన జీతం ఆలయం నుంచి తీసుకోమని పేర్కొన్నారు. 5,645 మందిలో కేవలం 738మందికే ఈ వేతనాలు అందాయి. మిగిలిన వారి సంగతి ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. గత నెల రోజులుగా దేవాదాయశాఖ కార్యాలయం, మంత్రుల చుట్టూ తిరిగిన అర్చక ఉద్యోగులు ఇక తిరగలేక తమ ఓపిక నశించిందనే భావనతో తిరిగి ఉద్యమానికి కార్యచరణ రూపొందించారు. జనవరి నెలలోనూ గత నెల చెల్లించిన వారికే సగం వేతనాలు వచ్చాయి. వీరిలో కూడా మరీ అందరికీ అందలేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన జీవోనే అమలుకు నోచుకోకపోతే ఎవరి జీవో దేవాదాయశాఖ అధికారులు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు. 5,645మంది అర్చక, ఉద్యోగుల్లో కొందరికే ఇవ్వాలని ముఖ్యమంత్రి ఎక్కడ పేర్కొనలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని బదనాం చేసేందుకే దేవాదాయశాఖ అధికారులు కొందరికి సగం జీతాలు చెల్లిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు. ఎక్కడాలేని విధంగా సగం ఆలయాల నుంచి మిగిలిన సగం ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లింపులు ఏమిటో ఆ శాఖాధికారులకే తెలియాలని అర్చక ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యమంత్రి అధికారులతో, మంత్రులతో సమావేశం జరిపినప్పుడు ఎలాంటి నిరాకరణ చెప్పని అధికారులు ప్రగతిభవనంలో జీవో అందజేసిన తరువాత వేతనాలు ఎందుకు నిలిపివేశారన్నది ప్రశ్నార్థకం. రెండు సంవత్సరాల కాలం సీఎం హామీకి పోగా జీవో జారీచేసిన రెండు నెలల తర్వాత వేతనాలు రాకపోగా సగం జీతాలు ఇచ్చి కూడా రెండు నెలలు గడవడంతో మిగిలిన అర్చక, ఉద్యోగులు తీవ్రస్థాయిలో అధికారులపై ధ్వజమెత్తుతున్నారు.

ముఖ్యమంత్రి 2017అక్టోబర్ 14న హైదరాబాద్ ప్రగతిభవన్‌లో అర్చక ఉద్యోగులకు ట్రెజరీ వేతనాలు 5,645 మంది చెల్లింపునకు మంత్రులు, అధికారుల సమయంలో అర్చక, ఉద్యోగులకు జీవో కాపీని అందజేశారు. ఎలాంటి నిరాకరణలు ఉన్నా అప్పుడు చెబితే సరిపోయేది కదా. తర్వాత కూడా ట్రెజరీ వేతనాలు చెల్లింపులకు రెండు నెలల గడువు ఉంది. ఆ తర్వాత అయినా ఈ చెల్లింపు అందరికీ వర్తించదనే అంశాన్ని ముఖ్యమంత్రికి తెలపాల్సిన బాధ్యత దేవాదాయశాఖ అధికారులకు ఉంది. కేవలం 738మందికి సగం వేతనాలు చెల్లింపుచేశారని అధికారుల్ని ప్రశ్నిస్తున్నారు.

ఓపిక లేకనే...

మాటిమాటికీ అధికారుల కాళ్లావేళ్ల పడటం, మంత్రుల చుట్టూ తిరగడం ఏమిటన్నది అర్చక ఉద్యోగుల్లో నెలకొన్న భావన. ముఖ్యమంత్రి జీవోనే చెల్లకపోతే ఏం చేసేదని, తిరిగి ఉద్యమబాటకు సిద్ధమయినట్టు తెలుస్తోంది.

అంతా గందరగోళం...

దేవాదాయశాఖలో పనిచేస్తున్న అర్చక, ఉద్యోగులకు కొందరికి ట్రెజరీ వేతనాలు వచ్చినా సగమే రావడం, మరికొందరికి అసలు రాకపోవడం, సగం వచ్చిన వారు మిగిలిన సగం ఆలయాల్లో నుంచి తీసుకోవాలనడం అంతా గందరగోళంగా మారింది. సగం జీతాలు ఆలయాల్లో నుంచి ఇవ్వాలని ఈవో, మేనేజర్‌కు ఎలాంటి ఆర్డర్స్ లేవు. దీంతో ఏం చేయాలని ఈవో, మేనేజర్లు తలలు పట్టుకుంటున్నారు.

రేపు ఖమ్మంలో రాష్ట్రస్థాయి అత్యవసర సమావేశం

మరోసారి ఉద్యమం చేపట్టేందుకు అర్చక, ఉద్యోగులు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి ఇచ్చిన జీవోను అమలు చేయని దేవాదాయశాఖ అధికారుల వైఖరికి నిరసనగా ఉద్యమంలోకి వెళ్లనున్నట్టు పేర్కొంటున్నారు. ఖమ్మంలో శనివారం రాష్ట్రంలోని అన్ని ఆలయాల ఆర్చక, ఉద్యోగ సంఘం అధ్యక్ష, కార్యదర్శులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేశారు. ఇప్పటికే అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు సమాచారం పంపినట్టు సమాచారం. అందరి సమక్షంలో ఆలయాల్లో అర్జిత సేవల నిలిపివేత తేదీని ప్రకటించనున్నట్టు తెలిసింది. దేవాదాయశాఖ అధికారుల తీరును నిరసిస్తూ ఆలయాల్లో అర్జిత సేవలు నిలిపితే అది ప్రభుత్వానికి చెడ్డపేరేనని, అధికారుల వల్లే అర్చక ఉద్యోగులు మళ్లీ ఉద్యమబాట పడుతున్నారని అర్చక ఉద్యోగుల సంఘం జేఏసీ నేతలు పేర్కొంటున్నారు.

'సమావేశానికి అందరూ హాజరుకావాలి'

ఖమ్మంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయంలో 6న రాష్ట్రంలో అన్ని ఆలయాల అర్చక ఉద్యోగులతో అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్టు వరంగల్ అర్చక, ఉద్యోగుల జేఏసీ కన్వీనర్ రమేష్ శర్మ, ఖమ్మం అర్చక ఉద్యోగుల జేఏసీ నేతలు దాములూరి వీరభద్రశర్మ, తోటకూర వెంకటేశ్వర్లు, రామశర్మ, ఎన్‌బీ. కృష్ణమాచారి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ఆలయాలతో సహా అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు హాజరుకావాలని కోరారు.



పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	గరిష్ఠం
పత్తి	4,000	5,050
మిర్చి	6,200	8,925
మిర్చి (తాలు)	3,500	4,000
కందులు	3,000	4,000
పెసలు	1,900	4,500
మినుములు	-	-
మొక్కజొన్న	1,160	1,160
వేరుశనగ	3,000	4,725

ఎక్సైజ్ అధికారులకు ఉత్తమ ప్రతిభా అవార్డులు



అకున్‌సబర్వాల్‌తో ఎక్సైజ్ సిబ్బంది

ఖమ్మం కమాన్‌బజార్/ వైరా, జనవరి 4: ఉమ్మడి ఖమ్మంజిల్లాలో సమర్థవంతంగా నాటుసారాను అరికట్టిన ఎక్సైజ్‌శాఖలోని ఏడుగురికి రాష్ట్రస్థాయి ఉత్తమ సేవ అవార్డులు వరించాయి. ఐదుగురు అధికారులు, ఇద్దరు కానిస్టేబుళ్లు ఈ అవార్డులకు ఎంపిక య్యారు. గురువారం హైదరాబాద్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సభర్వాల్ అవార్డులు ప్రదానం చేశారు. కొంతకాలం కిందట వరకు వైరా ఎక్సైజ్ సీఐగా పనిచేసి ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్టీఎఫ్ సీఐగా పనిచేస్తున్న ఎం.మోహన్‌బాబు, వైరా ఎక్సైజ్ ఎస్ఐ ఆర్.రాజిరెడ్డి, ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-1 సీఐ కె.రాజు, సీఐ కె.విజయ్‌కుమార్, కొత్తగూడెం ఎక్సైజ్ ఎస్ఐ షేక్. మొహబాబ్రాసాహ్మద్, కొత్తగూడెం డీటీఎఫ్ కానిస్టేబుల్ వై.సుమంత్‌కన్నా, ఖమ్మం ఎక్సైజ్ కానిస్టేబుల్ టి.నిర్మల అవార్డులు తీసుకున్నారు. వారిని జిల్లా అధికారులు అంజన్‌రావు, సోమిరెడ్డి తదితరులు అభినందించారు.

విన్నర్స్.. హైదరాబాద్

- ఖమ్మంలో ముగిసిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ టోర్నీ
- పురుషుల, మహిళల విభాగాల్లోనూ రాజధాని హవా
- క్రీడల్లో ఖమ్మం ఖ్యాతిని పెంచాలి: ఎమ్మెల్యే అజయ్



హైదరాబాద్, రంగారెడ్డి జట్ల మధ్య మ్యాచ్ దృశ్యం



మొదటి స్థానంలో నిలిచిన హైదరాబాద్ మహిళా జట్టుకు బహుమతి ప్రదానం చేస్తున్న ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్

ఖమ్మంస్పోర్ట్స్ జనవరి 4: ఖమ్మం నగరంలోని రెండు రోజులుగా జరుగుతున్న రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు గురువారం ముగిశాయి. పురుషులు, మహిళల రెండు విభాగాల్లోనూ హైదరాబాద్ జట్లు జయకేతనం ఎగరేశాయి. ముగింపు కార్యక్రమానికి నగర ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడల ద్వారా ఖమ్మం ఖ్యాతిని ఇనుమడింపచేయాలని అన్నారు. జిల్లాలో క్రీడారంగాన్ని అభివృద్ధి చేయడానికి తాను కృషి చేస్తానని, క్రీడాకరులు ప్రతిభచూపాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా క్రేజ్ ఉన్న బాస్కెట్‌బాల్ క్రీడకు జిల్లాలో కూడా ఆదరణ ఉందని అన్నారు. తన కుమారుడు కూడా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో ఆడాడని తెలిపారు. ఈ సందర్భంగా పెవిలియన్‌గ్రౌండ్ లో ఇండోర్‌స్టేడియం ఏర్పాటు చేయాలని జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ఎంవీ రమణ కోరగా.. కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ నార్మన్ ఇసాక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో బాస్కెట్‌బాల్ హబ్‌గా ఖమ్మంజిల్లా ఉందన్నారు. పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను తెలంగాణరాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి, త్వరలో చెన్నైలో జరిగే జాతీయ స్థాయి టోర్నమెంట్‌కు పంపుతామని తెలిపారు. అనంతరం క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి మేయర్ బత్తుల మురళీ, కార్పొరేటర్లు నాగండ్ల దీపక్‌చౌదరి, కమర్తపుమురళి, పగడాల నాగరాజు, డాక్టర్ సతీష్‌బాబు, రవిమారుత్, అథ్లెటిక్స్ కోచ్ గౌస్, వరంగల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ ప్రతాపరెడ్డి, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ పీవీ రమణ పాల్గొన్నారు.



హైదరాబాద్, మెదక్ జట్ల మధ్య మ్యాచ్ దృశ్యం

విజేతలు వీరే..

మహిళల విభాగం: ప్రథమ బహుమతి హైదరాబాద్ జట్టు, ద్వితీయ మెదక్ జట్టు, తృతీయ బహుమతి రంగారెడ్డి జట్టు.

పురుషుల విభాగం: ప్రథమ హైదరాబాద్ జట్టు, ద్వితీయ రంగారెడ్డి జట్టు, తృతీయ బహుమతి వరంగల్ జట్టు.

ఉత్సాహంగా T20



- రెండో రోజూ హుషారుగా వెంకటస్వామి మెమోరియల్ క్రికెట్ పోటీలు
- హాజరైన ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే మనోహర్

కొత్తగూడెం పోస్టాఫీస్‌సెంటర్,జనవరి 4: కొత్తగూడెంలోని ప్రకాశం మైదానంలో జరుగుతున్న జి. వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ టోర్నీ ఉత్సాహంగా సాగుతోంది. రెండో రోజు పోటీలకు జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవీకే. మనోహర్ హాజరయ్యారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఆయన మాట్లాడుతూ.. కొత్తగూడెంలో క్రీడాభివృద్ధి కృషి చేస్తామని అన్నారు. 1982లో ఇదే మైదానంలో ఆరంగేట్రం చేసిన హైదరాబాద్ క్రీడాకారుడు అజహరుద్దీన్ ప్రపంచంలోనే ఉత్తమ కెప్టెన్‌గా నిలిచారని అన్నారు. ఇలాంటి టోర్నీలు ఎక్కువగా నిర్వహించడం వల్ల గొప్ప క్రీడాకారులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఉమ్మడి జిల్లాల ద్రోణాచార్యులుగా చేకూరి వెంకట్, సన్నీ సోబర్స్‌ను చెప్పుకోవాలన్నారు. క్రికెట్ కోసమే వీరు చేస్తున్న కృషి, పట్టుదల ఎనలేనిదని కొనియాడారు. అనంతరం మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో.. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మహబూబాబాద్ జట్టు 19.5 ఓవర్లలో 79 పరుగులకే ఆలౌటైంది. జే. హరీష్ 42 పరుగులు చేయగా, భద్రాద్రి జట్టులో సుధీర్ మూడు వికెట్లు, బి. రాజ్ కుమార్, రెండు వికెట్లు, అజయ్ యాదవ్ రెండు వికెట్లు సాధించారు. మ్యాచ్ అనంతరం ఛేజింగ్ ప్రారంభించిన భద్రాద్రి జట్టు ఆరు ఓవర్లలోనే లక్ష్యం ఛేదించింది. సాయికుమార్ 44 పరుగులు, రిచర్డ్ 34 పరుగులు సాధించారు.

మరో మ్యాచ్‌లో..

మధ్యాహ్నం రెండో మ్యాచ్ ఖమ్మం - సూర్యాపేట జిల్లాల మధ్య జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన సూర్యాపేట జట్టు 119 పరుగులకు ఆలౌటైంది. సత్య 31 పరుగులు, బి. అనిల్ 23 పరుగులు చేశారు. ఖమ్మం బౌలింగ్ విభాగంలో రాజశేఖర్ 3 వికెట్లు, అభిలాష్ 2 వికెట్లు, హరీష్ 2 వికెట్లు తీశారు. 120 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఖమ్మం జిల్లా జట్టు 17.2 ఓవర్లలో కేవలం ఒక వికెట్ నష్టపోయి విజయం సాధించింది. నారాయణ 74 పరుగులు (నాటౌట్), సతీష్ 30 పరుగులు (నాటౌట్), శ్రీనివాస్ 30 పరుగులు చేశారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జీవీకే మనోహర్

మక్కను రక్షించండిలా..



- సస్యరక్షణతోనే మొక్కజొన్నలో అధిక దిగుబడి
- వైరా కేవీకే కో-ఆర్డినేటర్ హేమంత్ కుమార్



వైరా, జనవరి 4: ప్రస్తుతం మొక్కజొన్న 2-3ఆకుల దశ నుంచి పీచు(సిల్క్) బయటకు వచ్చే దశలో ఉంది. ఈ సమయంలో ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు ఎంతో ముఖ్యమైనవి. వాటిని సరిగా చేపట్టినట్లయితే.. మంచి దిగుబడి సాధించే అవకాశముందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ జె.హేమంతకుమార్ తెలిపారు.

ఎరువుల యాజమాన్యం..

రబీ మొక్కజొన్నకు 80-90కేజీల నత్రజని, 32కేజీల భాస్వరం, 33కేజీల పొటాష్ ఉండే ఎరువులను ఎకరానికి వేసుకోవాలి.

- నత్రజని సంబంధించిన ఎరువుని నాలుగు దఫాలుగా వాడాలి. విత్తేటప్పుడు, మొకాలు ఎత్తు దశలో(30-35రోజులు), పోటాకు దశలో(40-45రోజులు) పీచు ఏర్పడే దశలో(60-65రోజులు) వేసుకోవాలి.
- భాస్వరం సంబంధించిన ఎరువు మొత్తం దుక్కిలో వేయాలి. పొటాష్ సంబంధించిన ఎరువును సగం మోతాదు దుక్కిలోనూ, పూత దశలో వేసుకోవాలి.
- ప్రస్తుతం వాతావరణం చల్లగా ఉండటం వల్ల భాస్వరం ఎరువులను మోతాదుకు మించి వాడటం వల్ల పంటపై జింకులోపం ఎక్కువ వచ్చే అవకాశముంది. దీని నివారణకు రెండు గ్రాముల జింక్‌సల్ఫేట్ లీటరు నీటికి కలిపి 4-5రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.

నీటి యాజమాన్యం..

మొక్కజొన్న పంటకు 6-8 నీటితడులు అవసరం అవుతాయి. ముఖ్యంగా మొక్కజొన్నలో పూతకు ముందు, పూత, గింజ పాలు పోసుకునే దశ బాగా సున్నితం. మొక్కజొన్నలో విత్తేటప్పుడు, విత్తిన 15రోజుల తర్వాత, 30-35రోజులకు పూత దశలో, పూత వచ్చిన 15రోజులకు, గింజ పాలుపోసుకునే దశలో నీళ్లు పెట్టాలి. తేలిక నేలలో 1-2తడులు అవసరమవుతాయి.

సస్యరక్షణ..

ప్రస్తుత పరిస్థితుల్లో కాండం తొలిచే పురుగు, పేనుబంక, లద్దెపురుగు పంటను ఆశించే అవకాశముంది. కాండం తొలిచేపురుగు మొక్కలను ఆశించి, ఆకులపై రంధ్రాలను వరుసక్రమంలో పెట్టడం గమనించవచ్చు. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినటం వల్ల మొవ్వు చనిపోతుంది. ఇది సాధారణంగా 10-20రోజుల్లో ఆశిస్తుంది. దీని నివారణకుగానూ మోనోక్రోటోఫాస్ ఒక మిల్లీలీటరు లేక క్లోగాంట్రానిలిప్రోల్ 0.3మిల్లీలీటర్లు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. పైరు 25-30రోజుల దశలో ఎకరానికి మూడుకేజీల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను ఆకుల సందులలో వేయాలి.

పేనుబంక..

సాధారణంగా పొడి వాతావరణంలో 30రోజులుపైబడిన పైరును ఆశిస్తుంది. తల్లి, పిల్ల పురుగులు ఆకులు, కాండం నుంచి రసాన్ని పీల్చడం వలన ఆకులు పసుపురంగులో మారి ముడుచుకుపోతాయి. దీని నివారణకు మోనోక్రోటోపాస్ 1.6మిల్లీలీటర్లు లీటరు నీటికి లేదా డైమిథమేట్ రెండు మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

లద్దె పురుగు..

రబీ కాలంలో 7నుంచి 28రోజుల వయస్సుగల పంటను లద్దె పురుగు ఆశించి ఆకులపైన ఉన్నటువంటి పచ్చని పదార్థం గోకి తినడం వలన ఆకులు జల్లెడలాగా మారుతాయి. జల్లెడగా మారి క్రమేపి ఆకులు చీలికలుగా ఏర్పడుతాయి. నివారణకుగానూ పురుగులు చిన్నగా ఉన్నప్పుడు క్వినాల్‌ఫాస్ రెండు మిల్లీలీటర్లు లేదా మోనోక్రోటోఫాస్ 1.6మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

టార్సికమ్, మేడిస్ ఆకు ఎండు తెగులు..

అధిక తేమ, మంచు పడినప్పుడు ఆకులపైన పొడవైన కోలాకారపు బూడిద రంగు మచ్చలు ఏర్పడుతాయి. నివారణకు మాంకోజెబ్ 2.5గ్రాముల లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పాముపొడ..

నేలకు దగ్గరగా ఉండే కింది ఆకులపై బూడిద, గోధుమ రంగు మచ్చలు ఒకదాని తర్వాత ఒకటి ఏర్పడి, చూడటానికి పాముపొడ మచ్చలుగా కన్పిస్తాయి. నివారణకుగానూ ప్రొఫికోనజోల్ ఒక మిల్లీలీటరు లేదా హెక్సాకోనజోల్ రెండు మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఈ మెళకువలను పాటిస్తే అధిక దిగుబడి సాధించే అవకాశం ఉంది.

మేడారం ఇలా వెళ్దాం..



- ఖమ్మం నుంచి గుండాల మీదుగా మార్గం
- 160 కిలోమీటర్లలో గమ్యం
- దూరం, ట్రాఫిక్ రెండూ తక్కువే
- నాలుగు చక్రాల వాహనాల్లోనూ సులభ ప్రయాణం

గుండాల, జనవరి 4: 'మేడారం..' రాష్ట్రంలోనే అతిపెద్ద జాతర. ఇక్కడ కొలువుదీరిన సమ్మక్క-సారక్కను దర్శించుకునేందుకు పోటెత్తే భక్తులకు లెక్కే ఉండదు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన జాతరకు వెళ్లడానికి ఎదురయ్యే ప్రధాన సమస్యల్లో ఒకటి ట్రాఫిక్. రెండోది దూరం. అయితే.. ఈ రెండు ఇబ్బందులను అధిగమించే 'దారి' ఒకటుంది. అదే.. గుండాల మీదుగా సాగే వెళ్లే రహదారి.

ఖమ్మంటూ-మేడారం వయా గుండాల..

ట్రాఫిక్ సమస్య లేకుండా, భక్తులు పెద్దగా ఇబ్బంది పడకుండా గుండాల మీదుగా మేడారం వెళ్లొచ్చు. సాధారణంగా మేడారానికి ఖమ్మం నుంచి కొత్తగూడెం, పాల్వంచ, ఏటూరు నాగారం మీదుగా వెళ్తుంటారు. భక్తుల్లో అధిక భాగం ఈ దారిలోనే వెళ్లడంతో.. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఎదురవుతుంది. అదే సమయంలో దూరం కూడా మరింత భారమవుతుంది. ఈ సమసయను అధిగమించి, సులభంగా మేడారం చేరుకునేందుకు గుండాల మార్గాన్ని ఎన్నుకోవడం ఉత్తమం. ఖమ్మం నుంచి ఇల్లెందు మీదుగా గుండాలకు చేరుకుని, గుండాల నుంచి 62 కిలో మీటర్ల ప్రయాణం చేస్తే, మేడారం మహజాతరకు చేరుకోవచ్చు. గుండాల-పస్రా మధ్య రహదారిని అభివృద్ధి చేసేందుకు మేడారం జాతర నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేశారు.

సులువుగా ప్రయాణం..

ఇల్లెందు-గుండాల మధ్య డబుల్ రహదారిపై ప్రయాణించి, గుండాల-పస్రా మధ్య దాదాపు 4 కిలోమీటర్లు మట్టి రహదారిపై ప్రయాణం అనంతరం బీటీ రహదారిపై ప్రయాణం చేయవచ్చు. జాతర సమయంలో ప్రైవేటు వాహనాలను తాడ్వాయి మీదుగా మేడారం వెళ్లడానికి పోలీసులు అనుమతించరు. పస్రా మీదుగా మాత్రమే మేడారానికి మళ్లిస్తారు. అందువల్ల ఖమ్మం నుంచి మేడారం వెళ్లే భక్తులు గుండాల దారిని ఎంచుకుంటే ఇబ్బందులు పడకుండా జాతరకు వెళ్లవచ్చు. ఇల్లెందు-గుండాల, గుండాల-పస్రా మధ్య ట్రాఫిక్ సైతం అంతగా ఉండదు. అదే సమయంలో.. అడవి గుండా సాగే ప్రయాణంలో.. వాగులు, వంకల్లో సేదతీరేందుకు అవకాశాలు దండిగా ఉన్నాయి. అదేవిధంగా.. గుండాల మండలంలోని యాపలగడ్డ వద్ద మేడారం సమ్మక్క భర్త పడిగిద్దరాజు పుట్టిన గ్రామాన్ని, మేడారం తిరుగు జాతర ప్రదేశాలను చూడవచ్చు.



జనవరి 31 నుంచి జాతర..

భూపాలపల్లి జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం జాతరను జనవరి 31 నుంచి నిర్వహించడానికి అలయకమిటీ నిర్ణయించింది. ఫిబ్రవరి 1న సమ్మక్క-సారలమ్మలను గద్దెలకు తీసు వస్తారు. అదే రోజు పడిగిద్దరాజును తీసుకవచ్చి, ఎదుర్కోళ్ల కార్యక్రమం నిర్వహిస్తారు. సమ్మక్క-పడిగిద్దరాజులకు పెళ్లి తంతు నిర్వహించి, గద్దెలపైకి తీసుకవస్తారు. దాంతో జాతర ప్రారంభమవుతుంది. 2న భక్తులు మొక్కులు చెల్లించుకుని, తిరుగు ప్రయాణమవుతారు.





What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these
2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these
3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures
4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these
5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above
6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above
7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these
8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these
9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these
10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above
11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these
13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these
14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these
15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above
16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these
17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these
18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above
19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these
20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these
21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these
22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types
23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these
24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these
25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD
26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these
27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above
28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these
29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these
30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these
31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these
32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these
33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these
34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these
35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
   1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
   2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
   3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
   4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.
2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
   1) సాపేక్ష సిద్ధాంతం
   2) న్యూటన్ గమన నియమం
   3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం
3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
   1) సిద్ధాంతం 2) సత్యం
   3) సాధారణీకరణం 4) పరికల్పన
4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
   1) రుగ్వేదం 2) యజుర్వేదం
   3) అధర్వణ వేదం 4) సామవేదం
5. p విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
   1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
   3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్
6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
   1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
   2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
   4) బ్రౌనియన్ నియమం
7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
   1) ఔపయోగిక విలువ
   2) వృత్తి విలువ
   3) సౌందర్య విలువ
   4) ఉత్తేజాన్ని కలిగించే విలువ
8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
   1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
   2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
   3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
   4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం
9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
   1) పరిశీలన 2) హస్తలాఘవ
   3) నివేదన 4) చిత్ర లేఖన
10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
    1) విశ్లేషణ 2) సంశ్లేషణ
    3) అభిరుచి 4) వినియోగం
11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
    1) జ్ఞానం 2) వినియోగం
    3) నైపుణ్యం 4) అవగాహన
12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
    1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్
13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
    1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
    3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి
14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
    1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
    2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
    3) సాపేక్ష సిద్ధాంతం
    4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు
15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
    1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
    2) తక్షణ పునశ్చరణ సూత్రం
    3) స్వీయగమన సూత్రం
    4) విద్యార్థి పరీక్షా సూత్రం
16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
    1) లక్ష్యాత్మక పరిశీలన
    2) తరగతి కాలం
    3) పాఠ్యాంశ నిడివి
    4) తరగతి పరిమాణం
17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
    1) సింహావలోకనం 2) ప్రదర్శన
    3) సామాన్యీకరణం 4) నియోజనం
18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
    1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
    2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
    3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
    4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టిఆర్‌టి - 2017

స్కూల్ అసిస్టెంట్ - ఫిజికల్ సైన్స్ మెథడాలజీ



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
    1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
    3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు
20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
    1) పోస్టర్ 2) డయేరియా
    3) మాక్ అప్ 4) రికార్డింగ్
21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
    1) చార్ట్ 2) చిత్రం
    3) నిజవస్తువు 4) నమూనా
22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
    1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
    3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు
23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
    1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
    3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్
24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
    1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
    3) అయస్కాంత ధృవాల నియమం
    4) అయస్కాంత బలరేఖలు
25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
    1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
    3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి
26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
    1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
    3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం
27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
    1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
    3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం
28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
    1) యుణికా 2) శాస్త్ర కేరళం
    3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త
29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
    1) రూపన 2) సంకలన
    3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత
30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
    1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
    2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
    4) బహుళైచ్ఛిక ప్రశ్నలు
31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
    1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
    3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు
32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
    1) బయోగ్యాస్---------శక్తి వనరు
    2) ------------తరగని శక్తి వనరు
    3) -----------గ్యాస్------శక్తి------
    4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
    1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
    2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
    3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
    4) కాలగమనంలో మార్పులు చెందవు
34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
    1) గ్రీసు 2) ఈజిప్టు
    3) ఇంగ్లాండ్ 4) ఇండియా
35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
    1) నైతిక 2) బౌద్ధిక
    3) సాంస్కృతిక
    4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
    1) సాకెట్ 2) జాక్సన్
    3) ల్యూటన్ 4) ఆర్నెల్
37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
    1) సాధారణీకరించును
    2) సరైన ప్రయోగ విధానం సూచించును
    3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును
38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
    1) అధ్యయన 2) అన్వేషణ
    3) పరిశీలన 4) సృజనాత్మకత
39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
    1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ
40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
    1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
    3) బహుమానం
    4) మాటల ద్వారా ప్రశంసించడం
41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
    1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
    3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్
అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు
అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

అవీ..ఇవీ



ఎలక్ట్రీషియన్ల ఉద్యోగాలకు ఉచితంగా శిక్షణ

ఇల్లెందుటౌన్, జనవరి4: సింగరేణిలో ఎలక్ట్రీషియన్ ఉద్యోగాల భర్తీకి జరగబోయే పరీక్షలకు ఇల్లెందు ఏరియా నుంచి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఇల్లెందు ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 10 నుంచి పదిరోజుల పాటు ప్రతి రోజు మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆరు గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. దరఖాసుదారులు తొమ్మిదో తేదీలోపు స్థానిక ఎంవీటీసీ మేనేజర్ కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సింగరేణి ఉద్యోగం పొందడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఇల్లెందుటౌన్, జనవరి4: జేకే-5 ఓసీ నుంచి సీహెచ్‌పీకి బొగ్గు రవాణా చేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఇఫ్టూ జిల్లా అద్యక్షుడు ప్రసాద్, మోటార్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తొడేటి నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఇఫ్టూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు చాలీచాలని వేతనాలతో దుర్భర జీవనాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షుడు పాయం వెంకన్న, యాకూబ్, విజయానందం, శ్రీను, మురళి, సదానందం, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

రూ.73కోట్లతో ధాన్యం కొనుగోలు

- పౌరసరఫరాల అధికారి అమృతరెడ్డి

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4: పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో 2017-18 ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో 101 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ఇప్పటి వరకు రూ.73కోట్లతో 67,168 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని పౌర సరఫరాల సంస్థ జిల్లా అధికారి అమృతరెడ్డి తెలిపారు. ఎ-గ్రేడ్ రకానికి క్వింటాకు రూ.1,590లు, సాధారణ రకానికి రూ.1,550ల చొప్పున 6,412 మంది రైతుల వద్ద నుంచి ఈ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.

జలవేదన..

- కాల్వల్లోనే మురుగునీరు, చెత్తాచెదారం
- చెరువుల్లోకి చేరుతున్న బొగ్గునీరు
- కళేబరాలూ అందులోకే..
- వ్యర్థాలతో పూడుకుపోతున్న నాయుడుకుంట
- ముక్కుపుటాలదిరే దుర్వాసన
- విలవిల్లాడుతున్న జలచరాలు



నాయుడుకుంట చెరువు

ఓ వైపు సింగరేణి ఉపరితలగనుల కారణంగా కాలువల్లో నీరు రంగుమారుతోంది. మరో వైపు చెత్త చెదారం, సెప్టిక్ ట్యాంకుల మురుగు నీరు చెరువుల్లోకి చేరుతోంది. చనిపోయిన జంతువుల కళేబరాలు కూడా ఆ చెరువుల్లోనే పడేస్తున్నారు. వెరసి ఆ నీరు కలుషితమవుతోంది. దుర్వాసన వస్తోంది. చెరువుల్లోని జలచరాలు పనికి రాకుండపోతున్నాయి. ఆయకట్టు రైతులు సైతం ఆ నీటిని సాగుకు వినియోగించుకోవడానికి సంకోచిస్తున్నారు. చెరువుల పక్కనుంచి వెళ్లాలంటే ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మునిసిపాలిటీ పరిధిలోని నాయుడుకుంట చెరువు, నేరేళ్లకుంట చెరువుల్లో నీరు వ్యర్థాల తాకిడితో విలవిలాడుతోంది. ఆ చెరువు జలం.. గరళాన్ని తలపిస్తోంది.

మణుగూరురూరల్, జనవరి 4: మణుగూరు పట్టణం సహా సింగరేణి ఉపరితల గనుల ప్రభావం కాలువలు, చెరువులపై పడుతోంది. బ్లాస్టింగ్‌లతో పైకి లేచిన మట్టి, బొగ్గు ధూళి నేరుగా పట్టణాన్ని ముంచేస్తోంది. దీంతో పట్టణంలోని రహదారులపై నల్లని దుబ్బ పేరుకుపోతోంది. సీహెచ్‌పీ కాటా వద్ద బొగ్గులారీల నుంచి రహదారులపై పడిన బొగ్గుతో పాటు బ్లాస్టింగ్ సమయాల్లో గాలిలో కలిసిన బొగ్గు ధూళి పడి నిత్యం ఆ ప్రాంతం నల్ల దుబ్బతో మసకబారుతోంది. వీధుల్లోను, రహదారులపై పై పడిన ఆ దుబ్బను ఊడ్చి కాలువల్లోకి తోసేస్తుంటారు. దీంతో కాలువల్లో నీరు బొగ్గు రంగులోకి మారిపోతోంది. వర్షాకాలంలో ఓబీ మట్టి దిబ్బలనుంచి వచ్చేనీరు, సింగరేణి రహదారులపైనుంచి వచ్చే వరదనీటిలో బొగ్గు దుబ్బకలిసి అవి నేరుగా చెరువుల్లోకే వెళ్తున్నాయి. దీంతో ఆయా చెరువునీరు బొగ్గునీటితో కలుషితమవుతోంది.

కాలువల్లోనే వ్యర్థాలు, మరుగుదోడ్ల నీరు..

మునిసిపాలిటీ పరిధిలోని నాయుడుకుంట చెరువులోకి శేషగిరినగర్, శివలింగాపురం, భగత్‌సింగ్‌నగర్ ప్రాంతాల కాలువల నీరు చేరుతోంది. ఆయా ప్రాంతాల స్థానికులు, వ్యాపారులు చెత్త చెదారం, ఇతర వ్యర్థాలను కాలవల్లో పడేస్తున్నారు. మరుగుదొడ్ల ట్యాంక్ నీటిని కూడా కొందరు కాలువల్లోకే వదిలేస్తున్నారు. నాయుకుంట పక్కనే మటన్, చికెన్ మార్కెట్ ఉండడంతో ఆ వ్యాపారులు కూడా తమ వ్యర్థాలను చెరువులోనే పడేస్తుండటంతో నీరు కలుషితమవుతోంది. చెరువు ప్రారంభంలోనే పందులను కోసే దుకాణాలు కూడా ఉన్నాయి. ఆ వ్యర్థాలను సైతం నాయుడుకంటలోనే పడేస్తున్నారు. దీంతో ఆ చెరువునీరు మురుగు కంపు కొడుతోంది. వీటన్నింటి ధాటికి ఆ కుంటలో పెరిగే చేపలు విలవిల్లాడుతున్నాయి. మునిసిపాలిటీ పరిధిలోని మరో చెరువు నేరెళ్లకుంట పరిస్థితి అంతే. ప్రధానంగా ఓసీల నుంచి వచ్చే బొగ్గు నీటితోపాటు, డ్రెయిన్ల నీరు ఈ చెరువును కలుషితం చేస్తోంది. చెరువుకు ప్రధాన కాలువైన కట్టువాగులో వ్యాపారస్తులు అధిక మొత్తంలో వ్యర్థాలను పడేస్తుంటారు. వర్షాకాలంలో నాయుడుకుంట నీరు నేరేళ్లచెరువులోకి వెళుతుంటుంది. ఈ చెరువులోనే చనిపోయిన జంతు కళేభరాలను పడేస్తుండడంతో దుర్వాసన వస్తోంది. ఇలా మణుగూరు పట్టణంలోని రెండు ప్రధాన చెరువులు కలుషితమవుతున్న సంభంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు.

మా దృష్టికి రాలేదు
- ఏరియా జీఎం నర్సింహారావు

ఉపరితలగనుల నుంచి వచ్చే దుబ్బతో కాలువల్లో నీరు నల్ల బారి అవి చెరువుల్లోకి వెళ్తున్న విషయం మా దృష్టికి రాలేదు. దుబ్బ లేవకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. సైడ్‌డ్రెయిన్, కట్టు వాగుల్లో మురుగునీటిలో బొగ్గు డస్ట్ కలిసే విషయంపై ఆరా తీసి చర్యలు తీసుకుంటాం.

అధికారులకు లేఖ రాశాం
- ఐబీ ఏఈ రమేష్

నాయుడుకుంట, నెరేళ్లకుంట మురుగునీటితో కలుషితమవుతున్నాయని, దాన్ని నిరోధించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మునిసిపాలిటీ అధికారులకు లేఖ రాశాం. ఆ దిశగా వారు చర్యలు తీసుకుంటారు.



కట్టువాగు బొగ్గునీటిలో పడేసిన చెత్త చెదారం



నేరెళ్ళకుంట చెరువులో కలుస్తున్న మురుగు నీరు



రహదారిపై పేరుకుపోయిన బొగ్గు దుమ్ము, ధూళి



నాయుడుకుంటలో కలిసే వ్యర్థాలతో నిండిన డ్రెయిన్

సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో..

కాయకల్ప బృందం పరిశీలన

సుజాతనగర్, జనవరి 4: సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) రాష్ట్ర కాయకల్ప బృందం సభ్యుడు డాక్టర్ కోటిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. గురువారం జరిగిన ఈ తనిఖీల్లో ఆరుఅంశాల్లో బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌వో) నిబంధనలు, ప్రమాణాలకు అనుగుణంగా ఆరోగ్య కేంద్రాల నిర్వహణ ఉండాలని ఆ ప్రమాణాలకు తనుగుణంగా చెక్‌పాయింట్స్ ఇస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కాయకల్ప అవార్డు ఎంపికలో భాగంగా అన్నిఆరోగ్య కేంద్రాలను కాయకల్ప అవార్డుకమిటీ బృందాలు తనిఖీ చేస్తాయని అనంతరం నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. సుజాతనగర్ పీహెచ్‌సీ కాయకల్ప అవార్డు రేసులో ఉందని రాష్ట్ర అవార్డుకమిటీ సభ్యుడు తెలిపారు. పీహెచ్‌సీలోని ప్రతి విభాగంలోని అన్ని విషయాలను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి దయానందస్వామి, జిల్లాక్వాలిటీ మేనేజరు శృతి, ఆర్‌బీఎస్‌కే డీసీఎంవో పోటు వినోద్, ఎంవో రాజశేఖర్, చైల్డ్‌హెల్త్ ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ భాస్కర్, హెచ్‌ఈవో దుర్గాప్రసాద్, కవిత, జానకి, అనిత, హరిసింగ్, జగదీష్, జ్యోతి, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మందుల గదిని పరిశీలిస్తున్న కోటిరెడ్డి

అధికారుల నిలదీత..

- పనుల అడ్డగింత
- పరిహామిచ్చాకే ప్రారంభించాలి
- తేల్చిచెప్పిన నిర్వాసితులు

మణుగూరురూరల్, జనవరి4: పరిహారం చెల్లించకుండా పనులు ఎలా నిర్వహిస్తారని, అందులో 24 ఎకరాలకు సంబంధించిన ఎనిమిది మందికి పరిహారం విలువే నచ్చలేదని, ఆ భూములు తమకు అప్పగించాలని.. లీగల్ నోటీసు ఇచ్చి కోర్టులో కేసు వేసిన తర్వాతకూడా ఎలా పనులు జరుపుతారని మణుగూరు ఓసీ నిర్వాసితులు సింగరేణి అధికారులను నిలదీశారు. గురువారం మణుగూరు రెవెన్యూ పరిధిలోని భూమిలో ఓబీ పనులను నిర్వహిస్తున్న వాహనాలను నిర్వాసితులు అడ్డుకుని ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న ఓసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ లలిత్‌కుమార్, సింగరేణి ఎస్టేట్ అధికారి ఉషాశ్రీ సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. తమ భూములు ఇచ్చేందుకు మేము ముందుకు రాలేదని ఆమేరకు ఎటువంటి ఒప్పంద సంతాకాలు చేయలేదని, పైగా లీగల్ నోటీసులిచ్చి, కోర్టులో కేసుకూడ వేశామని.. అయిన తమ భూముల్లో పనులు ఎలా నిర్వహిస్తున్నారని ఆందోళనకారులు నిలదీశారు. దీంతో స్పందించిన అధికారులు న్యాయం చేసేందుకు అన్ని విధాలా సహకరిస్తామని, కొత్తగా వచ్చిన జేసీ మేడమ్‌ను కలిసి సమస్యను వివరిద్దామని నచ్చచెప్పినప్పటికిని ఆందోళనకారులు ఒప్పుకోలేదు. శుక్రవారమే జేసీని కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టంగా హామీనివ్వడంతో నిర్వాసితులు ఆందోళనను విరమించారు.



ఆందోళనకారులతో మాట్లాడుతున్న పీవో లలిత్‌కుమార్

సమసమాజ స్థాపనలో విద్యార్థులే కీలకం: ఏఐఎస్ఎఫ్



మాట్లాడుతున్న సందీప్

ములకలపల్లి, జనవరి4: సమసమాజ స్థాపనలో విద్యార్థులే కీలకమని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జ సందీప్ అన్నారు. గురువారం ఆసంఘం ఆధ్వర్యంలో పూసుగూడెం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు హజరైన టీజేఏసీ వైస్ చైర్మన్ షేక్ నబీసాహెబ్ మాట్లాడుతూ.. కష్టపడి చదివి సమాజానికి సేవచేయాలని సూచించారు. వినోద్, పద్దం వేణు, కస్తూరి పాల్గొన్నారు.

'పామాయిల్'తో నిరంతర ఆదాయం

మెలకువలు పాటించండి: ఆయిల్‌ఫెడ్ డీవో రాజశేఖర్‌రెడ్డి


మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

అశ్వారావుపేట, జనవరి4: ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులకు నిరంతర ఆదాయంతో లభాలు గడించవచ్చని ఆయిల్ ఫెడ్ డివిజనల్ మేనేజర్ రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని తిరుమలకుంటలో సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య అధ్యక్షతన రైతులకు పామాయిల్‌సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవో పామాయిల్ పంటకు చీడ పీడలు, పశువుల బెడద ఉండదన్నారు. అనంతరం పలు అంశాలపై సూచనలు చేశారు.సదస్సులో దమ్మపేట ఏరియా అధికారి ప్రవీణ్‌రెడ్డి, శిక్షణాధికారి రాధాకృష్ణ, హెచ్ఈఓ ఈశ్వర్, సిబ్బంది యశస్వీ, వెంకన్న, ఎంపీటీసీ మొడియం తిరుపతమ్మ, వార్డు సభ్యులు నారం నాగలక్ష్మి, వెంకన్నబాబు, పాల్గొన్నారు.

కోర్కెలు తీర్చే కోట మైసమ్మతల్లి

- 30 సంవత్సరాల క్రితం వెలసిన అమ్మవారు
- 2001లో ఆలయాన్ని నిర్మించిన విజయవాడ వాసులు


అటవీ ప్రాంతంలో ఆలయం, ఇన్‌సెట్‌లో అమ్మవారు

ములకలపల్లి, జనవరి4: భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లిగా.. కోట మైసమ్మ అమ్మవారు విరాజిల్లుతోంది. తల్లిని దర్శించుకుని మనసారా మొక్కితే కోరిన కోర్కెలు ఇట్టే తీరుతాయని ఈ ప్రాంత భక్తుల ప్రగాఢ విశ్వాసం. మండల పరిధిలోని చాపరాలపల్లి పంచాయతీ మామిళ్లగూడెం గ్రామ శివారు అడవిలో కోటమైసమ్మ అమ్మవారు 30 సంవత్సరాల క్రితం వెలిసింది. ఓ చెట్టు కింద వెలసిన అమ్మవారిని పొలాలకు వెళ్లే రైతులు పూజలు చేయడం ప్రారంభించారు.

2001లో ఆలయ నిర్మాణం

ఎటువంటి ఆలయం లేకుండా పూర్వం నుంచి ఓ చెట్టు కింద పూజలందుకున్న అమ్మవారుకు విజయవాడకు చెందిన కోనేరు సత్యనారాయణ, కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థంగా కుమారులు కోటేశ్వరరావు, పూర్ణచందర్‌రావులు 2001లో ఆలయాన్ని నిర్మించారు. వారి పొలాల్లోనే అమ్మవారి ఆలయం నిర్మించడం విశేషం. చుట్టూ పక్కల ప్రాంతాల ప్రజలు అమ్మవారి దర్శించుకోవడానికి పూర్వం కాలిబాటనే వచ్చేవారు. దీంతో గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మట్టిరోడ్డు, చప్టా నిర్మించారు. ప్రతి శుక్ర, ఆదివారాల్లో అమ్మవారిని దర్శించుకోవాడానికి చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు అధికంగా వచ్చి మొక్కులు తీర్చుకుంటుంటారు.

కోతుల బెడదనుంచి కాపాడండి

పలు ప్రభుత్వ శాఖల అధికారులకు గ్రామస్థుల వేడుకోలు


ఈవోఆర్డీకి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ములకలపల్లి, జనవరి4: వానరాల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వాటి బెడద నుంచి కాపాడాలని ములకలపల్లి గ్రామస్థులు గురువారం ముకుమ్మడిగా అధికారులకు విన్నవించి వినతి పత్రాలు అందచేశారు. మండల కేంద్రంలో కోతులబెడద రోజురోజుకు ఎక్కువై ప్రజలు ఒంటరిగా తిరగలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. కోతులు పంటల నాశనంతో పాటు ఇంటిపై కప్పులు ధ్వంసం చేస్తున్నాయని, దాడులు చేస్తుండటంతో మహిళలు ఒంటరిగా ఇంట్లో ఉండలేని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. అన్నం, కూరలు, సరుకులు ఎత్తుకెళ్లి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని తెలిపారు. కోతుల బెడద నుంచి గ్రామస్తులను కాపాడాలని, పోలీస్, రెవిన్యూ, ఫారెస్ట్, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి, ఇవోఆర్డీలకు వినతిపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి నాగేశ్వరరావు, ఖాదర్‌బాబా, రమేష్, షరఫీ, పీ. వెంకన్న, కే. కృష్ణ, లింగం, చారి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయం పాటించాలి: సీఐ

- మత, కుల పెద్దలు, పలు పార్టీల నాయకులతో సమావేశం


మాట్లాడుతున్న సీఐ అబ్బయ్య

అశ్వారావుపేటటౌన్, జనవరి4: ప్రజలంతా కులాలు, మతాలకు అతీతంగా సమైఖ్యతతో మెలగాలని సీఐ అబ్బయ్య సూచించారు. గురువారం పోలీస్ సర్కిల్ కార్యాలయంలో పట్టణంలోని పలు మత, కుల పెద్దలతో, రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సీఐ మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రైస్తవ మతాలనుంచి ఇద్దరు చొప్పున, రాజకీయ పార్టీల నుంచి ఇద్దరితో మొత్తం 15మందితో శాంతి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, పోలీసులు ప్రజలతో మమేకం అయ్యేందుకు ఈ శాంతి కమిటీలు ఉపయోగపడతాయన్నారు. ప్రజలు ఉద్వేగాలకు లోనుకాకుండా మసలుకోవాలని, ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు ఈ కమిటీల ద్వారా నిర్ణయం, సూచనలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండి పుల్లారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మొగళ్ళపు చెన్నకేశవరావు, బీజేపీ నాయకులు నూనె హనుమంతరావు, పుష్కర్ కుమార్, సీపీఐ జిల్లా నాయకులు సయ్యద్ సలీం, మున్నా, ఎన్డీ జిల్లా నాయకులు ప్రభాకర్, సీపీఎం నాయకులు చిరంజీవి నాయుడు, టీడీపీ నాయకులు కోరుకొండ రామమోహనరావు, ఎక్సైజ్ సీఐ ఇందుమతి, ఎస్ఐ వెంకటేశ్వరరావు, కెమిలాయిడ్స్ మేనేజర్ వేలూరి సుబ్రహ్మణ్యం, పలు మతాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

పాఠశాలలను సందర్శించిన గ్రేడింగ్ పరిశీలన బృందం

అశ్వారావుపేట రూరల్, జనవరి 4: మండలంలోని గుమ్మడివల్లి, పెదవాగుప్రాజెక్టు, నారాయణపురం ఉన్నత పాఠశాలలను గురువారం గ్రేడింగ్ పరిశీలనా బృందం సందర్శించింది. ఆయా పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. శంకర్ ఆధ్వర్యంలోని కోటయ్య, కొండలరావు, మోహనరావు, హరిబాబు, వెంకటేశ్వరరావు, వెంకటరమణ బృందం పరిశీలన చేశారు.

ట్రెజరీని ఏర్పాటు చేయాలి

అశ్వారావుపేట, జనవరి4: అశ్వారావుపేటలో ట్రెజరీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని యూటీఎఫ్ మడివి కృష్ణారావు డిమాండ్‌చేశారు. గురువారం అశ్వారావుపేటలో ఆసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సమావేశంలో కే హాథీరామ్, ఎన్ సురేష్, టీ శ్రీనివాసరావు, విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెనూను పాటించండి: ఎంఈవో

చంద్రుగొండ, జనవరి4: మెనూ ప్రకారం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎంఈవో సత్యనారాయణ ఆదేశించారు. గురువారం తిప్పనపల్లి తండాలోని జీపీఎస్ పాఠశాలను సందర్శించి భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయం పాటించాలన్నారు.

'ఓడీఎఫ్' మండలంగా మార్చుకుందాం

- సర్వసభ్య సమావేశంలో మండల సభ్యుల తీర్మానం


మాట్లాడుతున్న ఎంపీపీ వెంకమ్మ

దమ్మపేట, జనవరి 4: దమ్మపేట మండలాన్ని బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చుకుందామని గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు తీర్మానం చేశారు. గురువారం ఎంపీపీ అల్లం వెంకమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు, అధికారులు మాట్లాడారు. దొడ్లను వేగంగా పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. సమావేశానికి అధికారులు సమావేశానికి గైర్హాజరవుతున్నారని చర్యలు తీసుకోవాల న్నారు. దొడ్ల బిల్లులు చెల్లింపుల్లో జాప్యంపై పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ప్రస్తావించారు.

ఆటో స్టార్టర్లు తొలగించాలి...

వ్యవసాయానికి 24 గంటల కరంటు సరఫరా ప్రారంభం అయినందున స్వచ్ఛందంగా రైతులంతా ఆటోస్టార్టర్లను తొలగించుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ మేహేశ్ గురువారం సూచించారు. సమావేశంలో తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీవో సుభాషిణి, ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మడిపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు జలగం శ్రీనివాసరావు, రోహిణి, సోయం బాలరాణి, పోతిరెడ్డిపల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట: మండలంలోని తిరుమలకుంటలో సర్పంచ్ సున్నం రామలక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశం జరిగింది. ఎంపీడీవో శ్రీదివి శ్రీలలిత మాట్లాడుతూ దొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మొడియం తిరుపతమ్మ, నారం నాగ లక్ష్మి, ఈఓఆర్డీ దేవరాజ్, కార్యదర్శి గోపి, పాల్గొన్నారు.

మందకృష్ణను విడుదలచేయాలి

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పలుచోట్ల రిలే దీక్షలు, అర్ధనగ్న ప్రదర్శనలు


పేటలో ఆందోళన చేస్తున్న నాయకులు

ములకలపల్లి, జనవరి4: శాంతియుతంగా దీక్ష చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బేషరుతుగా ఆయనను విడుదల చేయాలని గురువారం ములకలపల్లిలో ఎమ్మార్పీఎస్ నాయకులు రిలేనిరాహారదీక్షలు చేపట్టారు. తహసిల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్షలకు పలుపార్టీలు, ప్రజాసంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ దీక్షల్లో సంఘం జిల్లాకమిటీ సభ్యుడు గంటా శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు గంటా వెంకటేశ్వర్లు, రాజు, వంశీ, సాగర్, నారాయణ, దుర్గా ప్రసాద్, రవి పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని గురువారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నార్లపాటి సత్యం, నాయకులు ఏలెటి ఫకీరయ్య, నార్లపాటి శ్రీను, రామకృష్ణ, నాగేశ్వరరావు, అశోక్, రంగారావు, పాల్గొన్నారు.

దమ్మపేట, జనవరి 4: మంద క్రిష్ణను విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ భద్రకాళికి గురువారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కొలికపోగు కాంతరావు, ముసలయ్య, రావూరి వీరయ్య తదితరులు పాల్గోన్నారు. మరో కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకుడు కొర్సా వెంకటేష్ మంద క్రిష్ణను బేషరతుగా విడుదల చేయాలన్నారు.

లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వినతి

ములకలపల్లి, జనవరి4: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఎజెన్సీ ధ్రువపత్రాలు రద్దు చేయాలని గురువారం ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ రాంనరేష్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు అగ్గి రవి, మడకం చిరుమప్ప, రవికుమార్, పూర్ణయ్య, నాగబాబు, కుర్సం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు కొత్తగూడెంలో సదరం శిబిరం

దమ్మపేట, జనవరి4: ఈనెల 6న కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో సదరమ్ శిబిరం జరుగుతుందని ఇందిరా క్రాంతి పథం ఏపీఎం నాగేశ్వరరావు గురువారం తెలిపారు. దివ్యాంగుల ధ్రువపత్రం లేని వారు, గతంలో సదరం శిబిరానికి హాజరుకాని వారు అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సెర్ప్ ఏపీఎం నుంచి టోకెన్ తీసుకెళ్లాలని కోరారు.

కబ్జా.. దర్జా!

- **ఇల్లెందులో భూ మాయ**
- **వందలాది ఎకరాల ఆక్రమణ**

ఇల్లెందుటౌన్, జనవరి 4: ఇల్లెందు పట్టణంలో కొందరు బడాబాబులు ప్రభుత్వ భూములను యథేచ్ఛగా ఆక్రమించుకొని కోట్లాది రూపాయలు గడిస్తున్నారు. రెవెన్యూ అధికారుల అండదండలతో రెచ్చిపోతున్నారు. సింగరేణి లీజులో ఉన్న భూములను ఆక్రమించారు. దర్జాగా నిర్మాణాలు సాగిస్తున్నారు. అయినప్పటికీ రెవెన్యూ శాఖ పట్టించుకోవడం లేదు. సింగరేణి బొగ్గుగనులకు పుట్టినిల్లయిన ఇల్లెందు పట్టణంతోపాటు పరిసరాల్లో ఉన్న భూములన్నీ బ్రిటీష్ హయాంలోనే అప్పటి నిజాం బొగ్గు వెలికితీసేందుకు సింగరేణికి వందలాది ఎకరాలు లీజుకిచ్చారు. సింగరేణి యాజమాన్యం ఇల్లెందు పట్టణంలోని సుమారు బావులను తవ్వి బొగ్గును వెలికి తీసింది. తదనంతరం 2009లో సింగరేణి యాజమాన్యం తమ ఆధీనం, లీజులో ఉన్న సుమారు 710.10 ఎకరాల భూమిని తిరిగి రెవెన్యూకు అప్పగించింది. అనంతరం ఈ భూములన్నీ రెవెన్యూ అధికారుల ఆధీనంలోనే ఉన్నాయి. అయితే అ సలు భూమాయ ఇక్కడే మొదలైంది.

దర్జాగా అమ్మేశారు

2009 నుంచి ఇప్పటి వరకు సుమారు పది సంవత్సరాలుగా రికార్డులపరంగా రెవెన్యూ వద్ద భూములున్నప్పటికీ అవన్నీ ఆక్రమణదారుల చేతుల్లోనే వున్నాయి. ఇల్లెందు పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న భూములు ఇటీవల కాలంలో భారీ ఎత్తున ఆక్రమణకు గురవుతున్నప్పటికీ రెవెన్యూ అదికారులు పట్టించుకోవడంలేదు. కొంతమంది ఆక్రమణదారులు దొడ్డిదారిలో పత్రాలు సృష్టించి వందలాది ఎకరాలు అమ్మేశారు. రూ. కోట్లు గడించారు.

గతంలో జరిగింది ఇదీ

సింగరేణి యాజమాన్యం ఇచ్చేసిన భూములు (సర్వే నెం. 609లో 348.83 ఎకరాలు, సర్వే నెం. 528లో 46.25 ఎకరాలు, సర్వే నెం. 537లో 314.32) ఎకరాలు ఉన్నట్టుగా కాగితాల్లో చూపించారు. 2009లో అప్పటి తహసీల్దార్ వీరయ్య, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌లకు స్వాధీనం చేశారు. అప్పటి సింగరేణి సీఎండీ ఆదేశాల ప్రకారం (నోట్ నెం. సీఆర్‌పీ/ఈఎస్‌టీ/కే/164/418 తేదీ: 24-11-2008, సీఆర్‌పీ/ఈ ఎ స్టే / కే / 164/ వై ఎ ల్ డీ / 1320 తేదీ:06-12-2008) భూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. స్వాధీనం చేసుకోవాలని అప్పటి ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టర్ (ఆర్‌సీ నెం. ఈ1/3979/2008 తేదీ: 09-03-2009) ఇల్లెందు తహసీల్దార్ ఆదేశించారు. ఇల్లెందు తహసీల్దార్ (ఫైల్ నెం. బీ/225/05) ముగ్గురు పంచుల(సాక్షుల) సమక్షంలో హద్దులు నిర్ణయించారు. సింగరేణి అధికారుల నుంచి స్వాధీనం చేసుకున్నారు.

ఈ సర్వే నంబర్లలో..

609 సర్వే నెంబర్‌లో జేకే కాలనీ క్వార్టర్స్, సింగరేణి పాఠశాల, సీఈఆర్ క్లబ్, ప్లే గ్రౌండ్, సర్వే నెంబర్లు 621, 622, 623, 624 భూములున్నాయి. సింగరేణి ఆస్తులు మినహా మిగిలి ఉన్న 609 సర్వే నెంబర్‌లో 349.33 ఎకరాలు, 528 సర్వే నెంబర్‌లో 46.25 ఎకరాలు సర్వే నెం. 537లో 314.32 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు. అయ్యప్ప గుడి, రాజీవ్‌గృహకల్ప భూమి సమీపంలో అసైన్డ్ భూమిని పలువురు ప్రస్తుతం ఆక్రమించుకొని అమ్మారు. కొనుగోలు చేసిన వారు నిర్మాణాలు సాగించారు. 528 సర్వే నెంబర్ పరిధిలో ఇల్లెందులపాడు తాగునీటి చెరువు శిఖం భూములు, వెనకాలున్న భూములను సైతం కొంతమంది ఆక్రమించుకొని సేద్యం చేస్తున్నారు. ఇటీవల మునిసిపాలిటీ అధికారుల ఫిర్యాదు మేరకు చెరువు శిఖం భూములతోపాటు ఆక్రమణ భూములు ఎంత ఉన్నాయని సర్వే చేసి తేల్చాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ రెవెన్యూ, మునిసిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. చెరువు పరిధిలో 46.25 ఎకరాల భూమి ఉన్నట్లుగా రెవెన్యూ లెక్కలు చెబుతున్నారు.

సర్వే నంబర్ 609, 537లో స్వాధీనం చేసుకున్న భూముల్లో మొత్తం ఇల్లెందు పట్టణ గృహ సముదాయాలతో కలిపి ఉండటం గమనార్హం. ప్రస్తుతం ఇల్లెందు పట్టణంలో భూముల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో పట్టణంలోని జగదాంబ సెంటర్‌లోగల 280 గజాల స్థలాన్ని ఓ ఆక్రమణదారుడు మరో వ్యక్తికి సుమారు రూ. 74 లక్షలకు అమ్మడాని సమాచారం. ఈ భూమి గజం సుమారు రూ. 26,500 ధర పలికింది. ఇల్లెందులపాడు చెరువు వెనక ఉన్న ప్రాంతంలో భూములను రియల్ వెంచర్లుగా మార్చి అమ్మకాలు చేస్తుండటం గమనార్హం. రిజిస్ట్రేషన్లు చేసేందుకు అవకాశం లేకపోయినప్పటికీ దొడ్డిదారిన పత్రాలు సృష్టిస్తుండటం విశేషం. ఇళ్లు నిర్మించే భూమికి మాత్రం ఎలాంటి రిజిస్ట్రేషన్ ఉండకపోవడం ఇక్కడ గమనించతగ్గ విషయం. చట్టప్రకారం ప్రభుత్వ భూములకు రిజిస్ట్రేషన్లు ఉండవనే అంశాలను అటు రెవెన్యూ, ఇటు రిజిస్ట్రేషన్ అధికారులు పరిగణలోకి తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన అక్రమార్కులు.. స్థలాల ధరలు పెంచారు. ఇదంతా కూడా రెవెన్యూ అధికారుల అండదండలతోనే చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

తహసీల్దార్ ఏమంటున్నారంటే...

ఈ విషయమై ఇల్లెందు తహసీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సర్కార్ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. ఆక్రమణలపై ఇంతవరకూ ఎవరూ ఫిర్యాదు చేయలేదు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎంతటి వారైనా ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.




ఇల్లెందులపాడు తాగునీటి చెరువు, ఆక్రమణదారుల చెరలో సర్కారు స్థలం

క్రమబద్ధీకరణకు రైట్‌రైట్

- **జీవో 171ను విడుదల చేసిన ప్రభుత్వం**
- **ఫలించిన ఎమ్మెల్యే కోరం, చైర్‌పర్సన్ మడత రమ కృషి**
- **8,010 ఇళ్ల యజమానులకు హక్కులు**

ఇల్లెందు, జనవరి 4: ఇల్లెందు పట్టణం అభివృద్ధికి ఎట్టకేలకు మరో అడుగుపడింది. నిజాం కాలంలో సింగరేణి కాలరీస్‌కు బొగ్గు గనుల తవ్వకాలకు లీజుకిచ్చిన భూముల్లో వందలాది మంది స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకోవడం, బొగ్గుగనుల తవ్వకాలు పూర్తయిన తర్వాత సింగరేణి యాజమాన్యం తిరిగి రెవెన్యూ శాఖకు అప్పగించింది. వీటిల్లో దశాబ్దాల తరబడి నివాసముంటున్న ప్రజలకు ఇళ్లస్థలాల క్రమబద్ధీకరిచంలేదు. ఈనేపథ్యంలో ఆర్‌అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు కృషితో ఎట్టకేలకు ఇల్లెందు పట్టణ క్రమబద్ధీకరణకు సింగరేణి కాలరీస్ కార్మికసంఘాల ఎన్నికల తరుణంలోనే ప్రభుత్వం జీవో నెం. 171ను జారీచేసింది. గురువారం ఈ మేరకు జిల్లా కలెక్టర్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల స్వీకరణకు షెడ్యూల్ సైతం జారీ చేశారు.

సుదీర్ఘకాలంగా ఎదురుచూపు

ఉమ్మడి రాష్ట్రంలో జారీ అయిన జీవోను ఇల్లెందు పట్టణానికి వర్తింపజేయకపోవడంతో గత మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరుపున పోటీచేసిన మడత వెంకట్, ఎమ్మెల్యేగా పోటీ చేసిన కోరం కనకయ్య ఇల్లెందు పట్టణ క్రమబద్ధీకరణ చేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల అనంతరం మునిసిపాలిటిలో అధికారంలోకి వచ్చిన పాలకవర్గం, ఎమ్మెల్యే కోరం కనకయ్య టీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఇల్లెందు పట్టణాన్ని క్రమబద్ధీకరించాలనే షరతు విధించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్‌పర్సన్ మడతరమ, కో ఆప్షన్ సభ్యుడు మడత వెంకట్ డిమాండ్ మేరకు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇల్లెందు పట్టణాన్ని క్రమబద్ధీకరిచేందుకు జీవో నెం. 171ను విడుదల చేసింది. ఇల్లెందు పట్టణంలోని సర్వేనెంబర్ 537,609 లో ఉన్న 19, 15,973 చదరపు గజాల భూమిలో నివాసముంటున్న ప్రజలకు హక్కులు కల్పించనున్నారు. ఫలితంగా పట్టణంలోని 8,010 ఇళ్లకు క్రమబద్ధీకరణ మూలంగా హక్కులు లభించనున్నాయి.

ఆర్‌డబ్ల్యూఎస్‌లో

ఉద్యోగోన్నతుల పండుగ

- **21 మంది ఏఈలకు డీఈలుగా పదోన్నతి**
- **ముగ్గురు డీఈల బదిలీ**
- **ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు**

ఖమ్మం కలెక్టరేట్, జనవరి-4: గ్రామీణ మంచి నీటిసరఫరా (ఆర్‌డబ్ల్యూస్) శాఖలో ఉద్యోగులకు సంక్రాంతి పండుగకు ముందే పండుగ వాతావరణాన్ని కల్పించింది. 21 ఏఈలకు డీఈలుగా పదోన్నతులు కల్పించింది. వారందరికీ పోస్టింగులను కూడా కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో గ్రిడ్ ఇంజనీర్లు కూడా ఉన్నారు. వీరిలో కొంతమంది ఖమ్మం జిల్లాలో పని చేస్తుండగా, మరికొంతమంది జిల్లాలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. నేడో రేపో వారు విధుల్లో చేరే అవకాశం ఉంది. వీరితో పాటు జిల్లాలో పనిచేస్తున్న ముగ్గురు డీఈలను కూడా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ప్రభుత్వం ఉగాది లోగా మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఈనేపథ్యంలో అధికారులకు బదిలీలు, పదోన్నతులు చేపట్టడం గమనార్హం.

పదోన్నతులు పొందిన ఏఈలు

పేరు	ప్రస్తుతం	పోస్టింగ్
శ్రీనివాసరావు	ఎర్రుపాలెం	భద్రాచలం
పద్మావతి	ఖమ్మం	ఇల్లెందు
రవి	మణుగూరు	నిర్మల్
సలీం	అశ్వారావుపేట	సిరిసిల్ల
రమేష్	భద్రాచలం	కాటారం

గ్రిడ్ ఇంజనీర్లు

పేరు	ప్రస్తుతం	పోస్టింగ్
రామారావు	ఇల్లెందు	భైంసా
ఏసోబు	మణుగూరు	భద్రాచలం
ప్రశాంత్	పాల్వంచ	మహ-బాద్
మహేందర్	కల్లూరు	మణుగూరు
బ్రహ్మదేవ్	భద్రాచలం	మణుగూరు
సత్యదేవ్	ఖమ్మం	భద్రాచలం

బదిలీ అయిన డీఈలు

పేరు	ప్రస్తుతం	పోస్టింగ్
పుష్పలత	ఖమ్మం	ఖమ్మం(ఆర్‌డబ్ల్యూఎస్)
రవికుమార్	ఖమ్మం	వరంగల్
అర్జున్‌రావు	కొత్తగూడెం	ఖమ్మం(క్యూసీ)

టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బీడీఎఫ్

భద్రాచలం, జనవరి 4: రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వానికి ప్రత్యామ్నాయంగా బహుజన డెమోక్రటిక్ లెఫ్ట్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనరావు అన్నారు. గురువారం పార్టీ జిల్లా ప్రథమ మహాసభల రెండోరోజు భద్రాచలంలోని పర్సా సత్యనారాయణనగర్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ప్రభుత్వం, కేసీఆర్ ఎన్నికలకు ముందు, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. దళితులకు, గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు బి.వెంకట్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన అనేక పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు బండారు రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనుల సమస్యల పట్ల టీఆర్‌ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీసభ్యులు పి. సోమయ్య, ఎం.సాయిబాబా, బి.హైమావతి, జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య, నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, ఏజే రమేష్, సున్నం రాజయ్య, మర్లపాటి రేణుక, కొక్కెరపాటి పుల్లయ్య, ఎస్‌ఏ నబి పాల్గొన్నారు. కాగా జిల్లా మహాసభలు గురువారం నాటితో ముగిశాయి.

సీపీఎం జిల్లా కార్యదర్శిగా అన్నవరపు కనకయ్య

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఎన్నిక గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా కార్యదర్శిగా అన్నవరపు కనకయ్య ఎన్నికయ్యారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా సున్నం రాజయ్య, మచ్చా వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, యలమంచిలి రవికుమార్, గుగులోతు ధర్మా, కొక్కెరపాటి పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణతోపాటు మరో 22 మంది జిల్లా కమిటీసభ్యులుగా ఎన్నికయ్యారు.

కనకయ్య బయోడేటా

పేరు: అన్నవరపు కనకయ్య
హోదా: సీపీఎం జిల్లా కార్యదర్శి
స్వగ్రామం: ములకలపల్లి మండలం మాదారం
విద్యార్హత: ఇంటర్
రాజకీయ నేపథ్యం: తొలి నుంచి కుటుంబంలోని వారంతా పార్టీలో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు
తల్లిదండ్రులు: రాములు, సత్యవతి
పార్టీలో ప్రస్థానం ఇలా: విద్యార్థి దశలో 1985-86లో ములకలపల్లి కమిటీ ఏర్పాటుకు శ్రీకారం. 1987-89లో వేలేరుపాడు, బూర్గంపాడు, కుక్కునూరు మండలాల ఎస్‌ఎఫ్‌ఐ బాధ్యుడిగా, 1991 నుంచి 2000 వరకు గీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఖమ్మం కేంద్రంగా బాధ్యతల నిర్వహణ. 2001 నుంచి 7 వరకు బూర్గంపాడు డివిజన్ కార్యదర్శి, 2008 నుంచి 14 వరకు పినపాక నియోజకవర్గ బాధ్యతలు, 2007 నుంచి ఇప్పటి వరకు... ఉమ్మడి జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల్లో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా ఇప్పటి వరకు..

జిల్లా మహాసభల తీర్మానాలు ఇవే

భద్రాద్రి జిల్లా పారిశ్రామికాభివృద్ధిపై తీర్మానం. దళితుల సమస్యలపై తీర్మానం. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలి. అసంఘటిత రంగంలో సాంఘిక భద్రత చట్టాన్ని అమలు చేయాలి. పెండింగులో ఉన్న కనీస వేతనాల జీతాలను వెంటనే సవరించాలి. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలి. కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరించాలి. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి. మైనార్టీల సమస్యలు పరిష్కరించాలి. జిల్లాలో గిరిజన యూనివర్సిటీ, మైనింగ్, మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి. అశ్వారావుపేట, టేకులపల్లిలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలి. సుజాతనగర్, జూలూరుపాడు, చంద్రుగొండ, దమ్మపేట, ఆళ్లపల్లి, కరకగూడెం, అన్నపురెడ్డిపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయాలి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶...............
2. mptele ▶...............
3. lyeolw ▶...............
4. inbraow ▶...............
5. lihodya ▶...............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనజురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వే ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వే(డీజేఆర్ఛ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్నతనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్‌లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వే తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి


అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్






చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ
శకునం చెప్పే
బల్లి తాను
పోయి కుడితిలో
పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.

జవాబులు


జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow
4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు
జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి





పేదలకు సేవ చేయాలన్నదే లక్ష్యం

- విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం
- నా బాధ్యతలను నూరుశాతం నిర్వహించేందుకు కృషి
- రామాలయంలో ప్రత్యేక పూజలు
- బాధ్యతలు చేపట్టిన సబ్‌కలెక్టర్ పమెలా సత్పథి


రామాలయంలో ధ్వజస్తంభం వద్ద నమస్కరిస్తున్న సబ్‌కలెక్టర్ సత్పథి

భద్రాచలం, జనవరి 4: 'మాది ఒడిశా లోని కోరాపుట్ జిల్లా మల్కనగిరి ప్రాంతం. భద్రాచలం ఏజెన్సీ ప్రాంత పరిస్థితులకు దగ్గరగా ఉండే ప్రాంతం. భద్రాచలంలో తొలి పోస్టింగ్ రావడం సంతోషంగా ఉంది..' అని గురువారం భద్రాచలం సబ్ కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన పమెలా సత్పథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ తొలినుంచి మా కుటుంబం ఏజెన్సీ ప్రాంతం. పేదల సమస్యలపై అవగాహన ఉంది. వారికి సేవ చేయాలంటే సివిల్ సర్వెంటుగానే సాధ్యమని భావించి సివిల్ సర్వీసెస్ రాసి ఐఏఎస్‌కు ఎంపికయ్యానన్నారు. విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తానన్నారు. ప్రభుత్వ అధికారిగా నా బాధ్యతలను నూరుశాతం నిర్వహించేందుకు అంకితభావంతో కృషి చేస్తానని సబ్‌కలెక్టరు ఆమె పేర్కొన్నారు.

ఆర్డీవో నుంచి బాధ్యతల స్వీకరణ

భద్రాచలం ఆర్డీవో బి.శివనారాయణరెడ్డి నుంచి సబ్‌కలెక్టరు పమెలా సత్పథి గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ఈ సమయంలో ఆర్డీవో భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో మండలాలు, గ్రామాలు, అటవీ విస్తీర్ణం తదితరాలను వివరిం చారు. అంతకుముందు సబ్‌కలెక్టరు కార్యాల యానికి చేరుకున్న ఆమెకు ఆర్డీవో శివ నారాయణరెడ్డి, తహసీల్దారు పీవీ రామకృష్ణ, సిబ్బంది అభినందనలు తెలిపారు. అలాగే భద్రాచలం ఐటీడీఏ ఏపీవో జనరల్ భీమ్‌రావు, ఎంపీడీవో రమాదేవి, మేజరు పంచాయతీ కార్యదర్శి సీహెచ్ శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పేరు: పమెలా సత్పథి
స్వస్థలం: సునబేడా, కోరాపుట్ జిల్లా, ఒడిశా
విద్యార్హత: బీఈ కంప్యూటర్స్
వృత్తి అనుభవం: సీఎస్ఐఆర్‌లో సైంటిస్టుగా, ఇన్ఫోసిస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా
ఐఏఎస్ బ్యాచ్: 2014 బ్యాచ్ 51వ ర్యాంకు
శిక్షణ: అసిస్టెంటు కలెక్టరుగా రంగారెడ్డి జిల్లా కలెక్టరు రఘునందనరావు వద్ద
తొలి పోస్టింగ్: భద్రాచలం సబ్‌కలెక్టరుగా బాధ్యతలు
తల్లిదండ్రులు: డిఫెన్స్ రీసెర్స్ అండ్ వెవలప్‌మెంటు ఆర్గనైజేషన్ ఆఫీసర్ ఆర్కే సత్పథి - ప్రబామై ఆచార్య
భర్త: డా.దీపాంకర్, ఆర్థోపెడిక్ సర్జన్, ఒడిశా ప్రభుత్వ వైద్యాధికారి
లక్ష్యం: పేదలకు అంకితభావంతో సేవ చేయడం


వేద ఆశీర్వచనం పలుకుతున్న అర్చకుడు

రామాలయంలో ప్రత్యేక పూజలు

సబ్‌కలెక్టరుగా బాధ్యతలు చేపట్టేందుకు వచ్చిన పమెలా సత్పథి ముందుగా భద్రాద్రి రామయ్యను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఆమెకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సబ్‌కలెక్టరుకు దేవస్థానం వైదిక సిబ్బంది వేదఆశీర్వచనం చేశారు. రామాలయ ప్రధాన అర్చకులు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు.

కొత్తగూడెం

వంతెన నిర్మాణానికి రూ.25లక్షలు

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4: సుజాతనగర్ మండల పరిధిలోని నరసింహాసాగర్ - కొత్త అంజనాపురం మధ్య వంతెనకు రూ.25లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు పంచాయతీరాజ్‌శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. గతంలో పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఎమ్మెల్యే జలగం విజ్ఞాపన మేరకు నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే జలగం వెంకటరావుకు ధన్యవాదాలు తెలిపారు.

పోలీసులకూ హెల్మెట్ తప్పనిసరి

కొత్తగూడెం క్రైం, జనవరి4: ద్విచక్ర వాహనాలు నడిపే పోలీస్ అధికారులు, సిబ్బంది సైతం హెల్మెట్ ధరించాలని డీఎస్పీ ఎస్ఎం. అలీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతిభద్రతలు కాపాడే క్రమంలో 24గంటలు విధుల్లో ఉంటూ హెల్మెట్ ధరించడం లాంటిచిన్న చిన్న విషయాలను మరిచిపోతున్నారని, ప్రమాదాల్లో తలకు గాయాలై మృతి చెందుతున్న ఘటనలే అధికమని ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నుంచి అమల్లోకొస్తుందన్నారు. పట్టణవాసులు సైతం ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించకుండ వాహనాలు నడిపే వారి వాహనాలు సీజ్ చేస్తామన్నారు. హెల్మెట్ కొనుక్కుని రసీదు చూపించాకే వాహనాలు విడుదల చేస్తామన్నారు.

'గణతంత్ర ' ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

అధికారుల సమావేశంలో కలెక్టర్

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4: రానున్న గణతంత్ర వేడుకలు పక్కా ప్రణాళికతో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అధికారులను ఆదేశించారు. తన సమావేశ మందిరంలో గణతంత్ర వేడుకలపై గురువారం ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గణతంత్ర వేడుకలు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని ప్రగతి మైదానాన్ని అందుకు అనుగుణంగా తీర్చిదిద్దాలని, పోలీసు, ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణ బాధ్యుడిగా కొత్తగూడెం తహసీల్దార్ అశోక చక్రవర్తి వ్యవహరిస్తారన్నారు. స్టాల్స్ నిర్వహణ, మైక్ ఏర్పాటు చేయాలన్నారు.జాతీయ సమైక్యతకు ఇనుమడింపజేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలను రూపొందించాలన్నారు. అధికారులంతా


మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు


హాజరైన అధికారులు

ఉదయం 8.45గంటలకు మైదానానికి చేరుకోవాలని సూచించారు. మార్చ్‌ఫాస్ట్ పోలీసు అధికారులు నిర్వహిస్తారని ప్రశంసా పత్రాలు జిల్లా రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్ చూస్తారని తెలిపారు. ప్రతి శాఖ నుంచి ఉత్తమ సేవలందించిన వారినే ఎంపిక చేయాలన్నారు. వికలాంగులు, లబ్ధిదారులు, రైతులకు ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేయాలని, సాధించిన ప్రగతిని నివేదిక రూపంలో 10తేదీలోగా డీపీఆర్‌వోకు పంపించాలన్నారు. డీఆర్‌వో కిరణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జగత్ కుమార్‌రెడ్డి, డీఎస్పీ ఎస్ఎం. అలీలు పాల్గొన్నారు.

ఈ-పోస్ యంత్రాలతో పారదర్శకత: తహసీల్దార్

జూలూరుపాడు, జనవరి4: చౌకదుకాణాలలో ప్రవేశపెట్టిన ఈ-పాస్ విధానంతో లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందుతాయని తహసీల్దార్ జక్కని స్వర్ణ తెలిపారు. గురువారం ఆమె మండలంలోని కొమ్ముగూడెం చౌకదుకాణంలో ఈ-పాస్ విధానాన్ని ప్రారంభించి బియ్యం పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. లబ్ధిదారులకు మెరుగైన సేవల కోసం ఈ-పాస్ యంత్రాలను డీలర్లంతా వినియోగించాలన్నారు. మండలంలోని 18 చౌకదుకాణాలలో ఈ-పాస్ విధానం ద్వారానే లబ్దిదారులకు సరుకులను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా జ్యోతి, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు చంటి, బాబూలాల్ పాల్గొన్నారు.

వేతన సవరణ కమిటీ వేయాలి: టీ యూటీఎఫ్

పాల్వంచ, జనవరి 4: ప్రభుత్వం తక్షణమే వేతన సవరణ కమిటీని వేయాలని తెలంగాణ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. పాల్వంచలోని టీయూటీఎఫ్ కార్యాలయంలో గురువారం జరిగిన ములకలపల్లి, పాల్వంచ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వేతన కమిటీలో ఉద్యోగ,ఉపాధ్యాయులు అనేక రకాలుగా నష్టపోయారని గత నష్టాలను పూడ్చే విధంగా నూతన వేతన సవరణ జరగాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలను దెబ్బతీసే సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలన్నారు. సమావేశంలో మాలెంపాటి వెంకటేశ్వర్లు రాజు, నగేష్, అశోక్, కిషోర్, అంబికాజాదవ్, రాము, బండి జానకిరాములు, వెంకట్, సుధాకర్ పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వద్దు..

మునిసిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ షఫీఉల్లా

పాల్వంచ టౌన్, జనవరి 4: కార్యాలయ సిబ్బంది విధుల్లో అలసత్వం వహించొద్దని పాల్వంచ మునిసిపాలిటీ ఇన్‌చార్జ్ కమిషనర్ షఫీఉల్లా అన్నారు.గురువారం మునిసిపల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పన్నుల వసూళ్లలో బిల్ కలెక్టర్లు ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని దాంతోపాటు వివిధ ధ్రువపత్రాల పరిశీలన సాకుతో పన్నుల వసూళ్లను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. సిబ్బంది పని దినాల్లో సమయపాలన తప్పని సరిగా పాటించి వేలిముద్రల పంచ్ ద్వారా హాజరునమోదు చేయాలన్నారు. కార్యాలయంలోని ప్రతిశాఖ తమ పనుల్లో అలసత్వం వహించొద్దని సూచించారు. సమాచారం లేకుండా విధులకు ఎగనామం పెట్టవద్దని, తప్పని సరిగా కార్యాలయానికి సమాచారం అందివ్వాలన్నారు. ఈ సమావేశంలో టీపీవో


అధికారులతో సమీక్షిస్తున్న ఇన్‌చార్జ్ కమిషనర్ షఫీఉల్లా

వర ప్రసాద్, ఏఈ రాజేష్, సీనియర్ అసిస్టెంట్స్ అంకుషావళి, సత్యనారాయణ, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పవన్ సీఎం కావాలని....


సైకిల్‌యాత్ర చేపట్టిన రమేష్

జూలూరుపాడు, జనవరి 4: రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో జనసేన అధికారంలోకొచ్చి పవన్‌కళ్యాణ్ సీఎం కావాలని మాచినేనిపేటతండా గ్రామానికి చెందిన ఆ పార్టీ కార్యకర్త, పవన్‌కళ్యాణ్ అభిమాని లాకావత్ రమేష్ సైకిల్ యాత్రను చేపట్టారు. గురువారం రామాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి సైకిల్‌పై హైదారాబాద్ బయలుదేరాడు. హైదారాబాద్-పార్టీ కార్యాలయం వరకు చేపట్టి పవన్‌కళ్యాణ్‌ను కలుస్తానన్నారు.

100శాతం గుడుంబా నియంత్రణ...: సిబ్బందికి ప్రశంసలు

కొత్తగూడెం క్రైం, జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100గుడుంబా రహిత రాష్ట్రంగా నిలిచేందుకు విశేష కృషి చేసిన ఎక్సైజ్‌శాఖకు చెందిన అధికారులు, సిబ్బందికి ఆ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్ గురువారం హైదరాబాద్‌లో ప్రశాంసాపత్రాలు , జ్ఞాపిక అందచేశారు. కొత్తగూడెం ఎక్సైజ్ ఎస్ఐ షేక్ ముబషీర్ అహ్మద్, కానిస్టేబుల్ సుమంత్ ఖన్నాలు జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని ఎక్సైజ్ సీఐ నరేందర్ అభినందించారు.


ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్‌సబర్వాల్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ముబషీర్‌అహ్మద్, సుమంత్‌ఖన్నా

హైదరాబాద్ శిక్షణ శిబిరంలో జిల్లా వాసులు

హైదరాబాద్ జూబ్లిహీల్స్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం ప్రారంభమైన పోలీసు శిక్షణలో ఇల్లెందు, కొత్తగూడెం సబ్ డివిజన్లలోని అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. రిసెప్షన్ ప్రాముఖ్యత, డీజీపీ మహేందర్‌రెడ్డి ఇటీవల చేసిన టీఎస్ యాప్ గురించి, సాంకేతికపరమైన నేర విచారణకు సంబంధించిన విషయాలను, ఫింగర్ ప్రింట్స్, క్లూస్ టీం విభాగాల పనితీరు పై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులకు ఇల్లెందు సీఐ సారంగపాణి ఆధ్వర్యంలో పలువురు ఎస్ఐలు హెడ్‌కానిస్టేబుళ్లు, ఐటీ కోర్టు టీం సభ్యులు హాజరయ్యారు.

సినిమాలు

కొత్తగూడెం

- దుర్గా: ఎంసీఏ
- పూర్ణ: ఏ పిల్లగాడ..
- పరమేశ్వరి: ఒక్కక్షణం
- విశ్వరూప: టూ కంట్రీస్
- మహేశ్వరి: హలో

పాల్వంచ

- వెంకటేశ్వర ఎంసీఏ
- వేణుగోపాల్ ఒక్కక్షణం..
- శాంతి టూ కంట్రీస్

ప్రధాన ఆసుపత్రి

సూపరింటెండెంట్
డాక్టర్ జనార్దన్ 8008553195
శుక్రవారం డ్యూటీ డాక్టర్
మాలతి క్రిష్టిన

గ్యాస్ సమాచారం

కొత్తగూడెం ఇండియన్ గ్యాస్ గోడౌన్ నుంచి 4న గ్యాస్ బుక్ చేసుకున్న వారికి 11 న సిలిండర్ అందజేస్తారు.
గ్యాస్ ఆన్‌లైన్ బుకింగ్
9848824365

రైతు బజార్ ధరలు

కిలో, రూపాయల్లో..
టమోట-15,పచ్చిమిర్చి-30,వంకాయ-20, బెండకాయ-35, కాకరకాయ-40,బోడ కాకరకాయ-60, బీరకాయ-50, దొండకాయ-30, చిక్కుళ్లు కాయలు-50, దోసకాయ-25, మసాల వంకాయ- 25, సోరకాయ ఒకటి రూ.15, పొట్లకాయ ఒక్కటి రూ.15, క్యాబేజీ-40, ఉల్లిగడ్డలు (రైతుబజారులో) రూ. 50, గోరుచిక్కుళ్లు - 35, చామగడ్డ-50, అలుగడ్డ- 20, క్యారెట్ - 60, క్యాప్సికమ్-70, తెల్ల వంకాయ-30,కంచ కాకర రూ.50, తోటకూర-5, కోతిమీర, పుదినాకట్ట ఒక్కటి10,పాలకూరకట్ట-5,చుక్కకూరకట్ట-5,బచ్చల కూరకట్ట-5,అరటికాయ-8

టీవీపీఎస్ ఆధ్వర్యంలో లూయీస్ బ్రెయిలీ జయంతి

కొత్తగూడెం పోస్టాఫీస్‌సెంటర్, జనవరి 4: చూపులేని వారిలో అక్షర వెలుగులునింపి అంధుల పాలిట బాంధవుడిగా నిలిచిన అంధుల లిపి సృష్టికర్త లూయీస్ బ్రెయిలీ జయంతిని గురువారం టీవీపీఎస్ కార్యాలయంలో నిర్వహించారు. టీవీపీఎస్ వ్యవస్థాపకులు జి. సతీష్ కేక్ కట్‌చేసి ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు శ్రీను, నాగేశ్వరరావు, బాబురావు, శైలజ, చాంద్‌పాషా, దుర్గ పవన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..



సీతారామ నిర్వాసితులకు పరిహారం చెల్లించాలి

కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4: చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలోసీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా కోరారు. ఈ మేరకు గురువారంకలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తొట్టిపంపు, బెండాలపాడు గ్రామాలకు చెందిన సుమారు 80 ఆదివాసీ కుటుంబాలు పోడు భూములు సాగుచేసుకుంటూ ఉన్నారని, హక్కు పత్రాలు మంజూరు చేయాలని పలుమార్లు దరఖాస్తు చేసిన అధికారులు పట్టించుకోలేదని ఆయన తెలిపారు. రెవెన్యూ, అటవీ శాఖాధికారులు సర్వే జరిపి హక్కు పత్రాలు ఇవ్వకుండా చేతులు దులుపుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం అట్టి భూముల్లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాల్వలు నిర్మాణం జరుగుతున్నాయని, వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సీపీఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాథం, ఊకే నారాయణ, భూ నిర్వాసితులు సున్నం సూరిబాబు, పాటి రామారావు, కుర్సం రాములు, సందీప్ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నూతన కమిటీ

పాల్వంచ రూరల్, జనవరి 4: మండలంలోని లక్ష్మీదేవిపల్లి- వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ౌరవాధ్యక్షుడిగా బి.తిరుపతి, అధ్యక్షుడిగా శ్రీపాద సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా బి.బ్రహ్మం, ఎస్.వెంకటేశ్వర్లు, ఆరుద్ర ముత్తిలింగయ్య, ప్రధానకార్యదర్శిగా దోనోజు భద్రాచారి, సహాయ కార్యదర్శులుగా ఎ.కాశయ్య, బి.లలిత, కోశాధికారిగా దిగూట్ల సత్యనారాయణ, ప్రచార కార్యదర్శిగా గుగ్గిళ్ల శ్రీలత సహా మరో ఇద్దరిని ఎన్నుకున్నారు. వీరితో పాటు కమిటీ మరో ఏడుగురిని కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు దిగూట్ల వెంకటాచారి, తాళ్లూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

బాబా ఆలయం..

భక్తుల కొంగుబంగారం

8 మండలంలో ఏకైక ఆలయం 8 నిత్యం భక్తులతో సందడి 8 నిరంతరపూజలు

ఆధ్యాత్మికం



వెంగన్నపాలెంలోని శ్రీషిర్డీసాయిబాబా ఆలయం

జూలూరుపాడు, జనవరి 4: కోర్కెలు తీర్చే దైవంగా, భక్తుల పాలిట కొంగు బంగారంగా భాసిల్లుతున్నాడు సాయిబాబా. వేలాది మంది భక్తుల పూజలందుకుంటున్నాడు. ప్రతి గురువారం ఈ ఆలయంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తుండడం ఈ ఆలయ కమిటీ ప్రత్యేకత. ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, ఆలయ అభివృద్ధి కోసం పాటు పడుతున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడడం మరో ప్రత్యేకత. వెంగన్నపాలెం గ్రామంలోని దత్తనగర్‌లో రాష్ట్రీయ రహదారి పక్కన 2002లో సాయిబాబా ఆలయాన్ని నిర్మించారు. 2003లో విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. రాకపోకలకు అనువుగా ఉండడంతో జూలూరుపాడు ప్రాంతానికి చెందిన వారే కాకుండా ఇతర మండలాలకు చెందిన భక్తులతో పాటు, ప్రయాణికులు బాబాను దర్శించుకుంటారు. ఈ ఆలయాన్ని సర్వాంగ సుంధరంగా తీర్చి దిద్దారు. గత రెండేళ్ల క్రితం సుమారు రూ.10 లక్షలతో ఆలయ పునః నిర్మాణాన్ని నిర్మించారు.

మండలంలో ఏకైక బాబా ఆలయం కావడంతో ఈ ఆలయానికి భక్తుల రద్దీ అధికంగానే ఉంటోంది. నిత్యం పూజా కార్యక్రమాలు జరుగుతుంటాయి. ప్రతి గురువారం ఈ ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ఆలయ ప్రాంగణంలో దాని(నిత్య అగ్ని యంత్రం) మండపాన్ని, అన్నదానానికి కూడా మరో మండపాన్ని ఏర్పాటు చేశారు. ప్రతిఏటా దత్తజయంతి, గురుపౌర్ణమి సహా ఆ రోజుల్లో మహా అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయి. కార్తీక మాసంలో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు, సామూహిక సత్యసాయి వ్రతాలు, గోపూజా కార్యక్రమాలను కూడా జరుపుతారు. ఈ ఆలయానికి వచ్చి ఏదైనా కోరుకుంటే అది నెరవేరుతుందని భక్తుల విశ్వాసం.



ఆలయంలో సాయిబాబా విగ్రహం

ఈ బాబా విగ్రహం ప్రత్యేకం



ఈ ఆలయంలో ఏర్పాటు చేసిన బాబా విగ్రహానికి ఒక ప్రత్యేకత ఉంది. పాలరాతితో మలచబడిన విగ్రహంలో అభయహస్తంతో బాబాదర్శనమిస్తారు. ఇలాంటి విగ్రహాలను కొన్ని ఆలయాలలో మాత్రమే ప్రతిష్ఠింస్తుంటారు. ఉమ్మడి జిల్లాలో నాలుగైదు చోట్ల ఇలాంటి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆలయం అభివృద్ధికి కమిటీసభ్యుల కృషి అభినందనీయం.

- జంధ్యాల శ్రీశైలపతి, ఆలయ పూజారి

అథ్లెటిక్స్ సబ్ జూనియర్స్ జిల్లా జట్ల ఎంపిక

8 క్రీడాకారుల విశేష స్పందన

8 350 మంది హాజరు



ఎంపికల్లో పాల్గొన్న క్రీడాకారులు

చుంచుపల్లి, జనవరి4: చుంచుపల్లి మండలం రుద్రంపూర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ క్రీడా మైదానంలో అథ్లెటిక్స్ సబ్ జూనియర్ జిల్లా జట్టు ఎంపికలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి జీఎం రమణమూర్తి, టూ టౌన్ సీఐ శ్రీనివాస్ మాట్లాడారు. కోలిండియా, జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు జయశంకర్ మైదానం వేదిక వేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధి మహిధర్ పర్యవేక్షణలో ఎంపికలు జరిగాయి. ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 350మంది అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. బాలుర, బాలికల విభాగంలో 22మందిని ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు 8, 9తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం షాలెం రాజు, డిప్యూటీ జీఎం డి. సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

సబ్ జూనియర్ బాలికల జట్టు : మేఘన, శివాని (పాల్వంచ),నవ్య (ములకలపల్లి), బి. హారిక (భద్రాచలం), ఎ. వందన (కొత్తగూడెం), కే. దీక్షిత సాయి (మణుగూరు), శ్రీ దీపిక (మణుగూరు), ప్రదిత (అశ్వాపురం), అమృతవర్షిణి (పీవీసీ), లిఖిత జ్వాల (ఇల్లెందు), సింధు (కొత్తగూడెం)

బాలుర జట్టు: లిఖిత్ (భద్రాచలం), టీ. సురేష్, రవి (అన్నపురెడ్డిపల్లి), సాహిల్, సమీర్ అహ్మద్, ఫరహాన్, రాజారత్నం, ఛత్రపతినాథ్ (కొత్తగూడెం), ప్రణయ్ నాయక్ (పాల్వంచ), రాజేష్, సాయి (పార్నలగండి)

మెరుగైన పీఆర్‌సీ ఇవ్వండి..

8 విద్యుత్‌శాఖ మంత్రికి టీఆర్‌వీకేఎస్ నేతల వినతి

కేటీపీఎస్(పాల్వంచ), జనవరి4: త్వరలో చేపట్టే వేతన సవరణ కమిటీలో విద్యుత్ కార్మికులకు మెరుగైన పీఆర్‌సీ ఇప్పించాలని తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం నేతలు విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని కోరారు. ఈమేరకు పాల్వంచలోని కేటీపీఎస్‌కు చెందిన జెన్కో యూనిట్ అధ్యక్షుడు చారుగండ్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ డోలి శ్రీను నేతృత్వంలో రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జాన్సన్, కోడూరి ప్రకాష్ గురువారం హైదరాబాద్‌లో మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. నిరంతర విద్యుత్ ప్రకటన సందర్భంగా కార్మికులకు ఇంక్రిమెంట్ ఇవ్వటంతో పాటు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కృతజ్ఞతా పూర్వకంగా మంత్రిని సన్మానించారు. సమస్యల పరిష్కారం పట్ల మంత్రి సానుకూలంగా స్పందించినట్టు నాయకులు పాల్వంచ విలేకరులకు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో నాయకులు కరెంటురావు, భాస్కర్,రాజు, మోసిన్ ఉన్నారు.



విద్యుత్‌శాఖ మంత్రిని సన్మానిస్తున్న దృశ్యం

ఎమ్మార్పీఎస్ ధర్నా

కొత్తగూడెంపోస్టాఫీస్‌సెంటర్, జనవరి 4 : ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. టీడీ చల్లా ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు పుల్లూరి కుమార్ నాయకులు మొగిలి దాసరి శ్రీనివాస్, సోమయ్య, కొప్పుల రమేష్, కే. కృష్ణ, భాస్కర్, రమేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'లూయీ' జయంతి

టేకులపల్లి, జనవరి 4: చూపులేని వారి జీవితాల్లో వెలుగు నింపిన బ్రెయిలి లిపి సృష్టికర్త లూయీ జయంతిని గురువారం టేకులపల్లిలో విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో టీవీపీఎస్ మండల అధ్యక్షుడు సతీష్, బాబురావు, శ్రీను, బిక్కులాల్, కృష్ణ, రమేష్, భద్రునాయక్, రామక్రిష్ణ, అమ్మీ, వీరమ్మ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న దివ్యాంగులు

ఆదివాసుల ఆందోళనలకు పోలీసుల బ్రేక్

- ర్యాలీకి అనుమతి నిరాకరణ
- తహసీల్దార్‌కు నాయకుల వినతి

ఇల్లెందురూరల్, జనవరి4: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, ఎస్టీ ధ్రువపత్రాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తుడుందెబ్బ, ఏటీఏఫ్, ఏఎస్‌యూ, ఏఎంఎస్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా ఇల్లెందులో నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆదివాసులు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వచ్చేందుకు సన్నద్ధమవుతుండగా ఇల్లెందులో 144 సెక్షన్ అమలులో ఉందంటూ ఆదివాసులను, నాయకులను హెచ్చరించారు. కరెంటాఫీస్, 21పిట్ ఏరియా, జెండాలవాగు సమీపంలోని ఆదివాసులను పోలీసులు అడ్డుకొని ర్యాలీలు, ధర్నాలు, ప్రదర్శనలు జరపొద్దని, జరిపితే కేసులు నమోదుచేస్తామని హెచ్చరించడంతో ఆదివాసులు వెనుతిరిగారు. ఆదివాసులకు, పోలీసులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదాం జరిగింది. తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చేందుకైనా అనుమతి ఇవ్వాలని ఆదివాసీ నాయకులు పోలీసులను కోరారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ముత్తయ్యకు ఆదివాసీ సంఘాల నాయకులు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ముక్తి రాజు, సూర్యపాక ప్రభాకర్, కుంజ వసంతరావు, ఏటీఏఫ్ జిల్లా అధ్యక్షులు కుర్సం అంజయ్య, కుంజ కృష్ణ, చాపల రమేషబాబు, సూర్యపాక రమేష్, బర్ల రామ్మూర్తి, జబ్బ రామ్మూర్తి, మోకాళ్ళ వెంకటనారాయణ, నాగేశ్వర్‌రావు, కృష్ణార్జున్‌రావు, అరెం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ సాదులసారంగపాణి, ఎస్ఐ కొమరెల్లి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటుచేశారు.



అడ్డుకుంటున్న పోలీసులు



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

144 సెక్షన్‌తో ఉద్యమాన్ని ఆపలేరు

144 సెక్షన్‌తో ఆదివాసుల ఉద్యమాన్ని ప్రభుత్వం ఆపలేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసాల సురేష్ హెచ్చరించారు. గురువారం ఇల్లెందులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగంలో ఎస్టీలు గుర్తింపువున్న 9 ఆదిమ తెగలకు మాత్రమే ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెల్లం నర్సింహరావు, నాగరాజు, ఉపేందర్, గోవర్ధన్, చైతన్య, సాంబశివరావు, మల్లేష్, కిషోర్, వీరభద్రం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి

- జిల్లా ఇన్‌చార్జ్ రవాణాశాఖాధికారి

ఇల్లెందురూరల్,జనవరి4: రోడ్డుభద్రతపై ట్రాన్స్‌పోర్ట్ లారీ డ్రైవర్లకు అవగాహన తప్పనిసరిగా ఉండాలని జిల్లా రవాణాశాఖాధికారి భీమిరెడ్డికృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని లలితాపురం గ్రామంలో ఖాజామోటార్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వర్కర్స్ యాక్ట్‌పై డ్రైవర్లకు, లారీ యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ లారీ డ్రైవర్లు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్ సూచనలు పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. లారీ యజమానులు తమ వాహనాలను తెలంగాణ కార్మికశాఖ వెబ్‌సైట్‌లో... డ్రైవర్లు, స్థానిక కార్మికశాఖ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇల్లెందు కార్మికశాఖ అధికారి ఏడెల్లి ఉప్పలయ్య, ఖాజా మోటార్ డ్రైవింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎండీ. ఖాజా, ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ నాయకులు రామారావు, రహీం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

మా బతుకులు నాశనం చేయొద్దు

జతీయ రహదారి నిర్మాణంతో సర్వం కోల్పోతాం: గ్రామస్థులు

టేకులపల్లి, జనవరి4: ఇల్లెందు -కొత్తగూడెం రహదారిని నేషనల్‌హైవేగా మార్చి తమ బతుకులు నాశనం చేయొద్దని రహదారికి ఇరువైపుల టేకులపల్లిలో నివసిస్తున్న గ్రామస్థులు, వ్యాపారులు అధికారులను వేడుకుంటున్నారు. టేకులపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్థులు మాట్లాడారు. మండలంలోని టేకులపల్లితో పాటు 9వమైలుతండా, బేతంపూడి, సులానగర్, సీతారాంపురం, లాలుతండా, బొమ్మనపల్లి గ్రామాల్లో ఆర్అండ్‌బీ నిబంధనల మేరకు ప్రధాన రహదారికి 50అడుగు దూరంలో నివాస గృహాలు, వ్యాపారాల కోసం భవనాలు నిర్మించుకున్నామన్నారు. కానీ నేషనల్‌హైవే పేరుతో సర్వే అధికారులు ప్రధాన రహదారికి ఇరువైపుల 75అడుగుల దూరం వరకు రోడ్డు కోసం సర్వేలుచేశారని... దీంతో రోడ్డు ప్రక్కన నివాస గృహాలు కూల్చివేస్తారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నివాసాలకు నష్టం వాటిల్లకుండా బైపాస్‌రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మాజీ సర్పంచ్ ఇస్లావతు రెడ్యానాయక్, గుండా నర్సింహారావు, గుడిపూడి మోహన్‌రావు, గజ్జెల రాంశేఖర్, హాజీ, మూడు సంజయ్, రామస్వామి, బాబు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న గ్రామస్థులు

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఐటీడీఏ డీటీడబ్ల్యూ రామ్మూర్తి

ఇల్లెందురూరల్,జనవరి4: గిరిజన సంక్షేమ పాఠశాలలో ఈ ఏడాది 10వ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ డీటీడబ్ల్యూ సీహెచ్. రామ్మూర్తి సూచించారు. గురువారం మండల పరిధిలోని బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ మెరుగైన ఫలితాల కోసం ఉపాధ్యాయులు శ్రమించాలని కోరారు. కార్యక్రమంలో ఏటీడీవో సత్యనారాయణ, హెచ్ఎం వెంకటరమణ, వార్డెన్ తులసిరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

టేకులపల్లి, జనవరి4: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యాభివృద్ధికి కృషిచేయాలని జడ్పీటీసీ సభ్యులు లక్కినేని సురేందర్‌రావు సూచించారు. టేకులపల్లిలో గురువారం యూటీఎఫ్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్లను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కిషోర్ సింగ్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, రామకృష్ణరాజు, వరలక్ష్మీ, రాంచందర్‌రావు, పాండురాజు, కృష్ణ, నాగలక్ష్మీ, సుజాత, ఉష్మశ్రీ, సుజాత, మంజుల, విజయనిర్మల, తదితరులు పాల్గొన్నారు.

'తిరుపతిరావు కమిటీని రద్దుచేయాలి'

ఇల్లెందుటౌన్,జనవరి4: ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు పెంచేందుకు సిఫార్సు చేసిన తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలని టీఎస్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నటరాజ్ డిమాండ్ చేశారు.

ఇల్లెందు సినిమాలు

కళాంజలి	- ఎంసీఏ
లలిత్ కళామందిర్	- 2 కంట్రీస్
శ్రీ సీతారామ	- ఒక్కక్షణం

స్థూపాల తొలగింపుపై వామపక్షాల నిరసన

- ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ

ఇల్లెందు,జనవరి4: రోడ్డ విస్తరణ, ఆధునికీకరణ పనుల్లో భాగంగా ఇల్లెందు మండలం సుభాశ్‌నగర్ సెంటర్ జంక్షన్ రింగ్‌లో ఏర్పాటు చేసిన స్థూపాలు తొలగించడంతో సీపీఐ, ఎన్డీ పార్టీల నేతలు అనుబంధ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సుభాశ్‌నగర్ సెంటర్‌లో ఖమ్మం-కొత్తగూడెం-ఇల్లెందు మార్గాలను కలిపే కూడలి రింగ్ నిర్మాణంలో, రహదార్ల విస్తరణలో అడ్డుగా ఉండటంతో భగత్‌సింగ్ విగ్రహంతోపాటు రాజీవ్‌గాంధీ విగ్రహం ఎన్డీ స్థూపాలు, ఇటీవల రహదారుల నిర్మాణానికి సంబంధించిన శిలాఫలకాలను తొలగించారు. ఈ సమాచారం అందుకున్న ఎన్డీ నాయకులు మధు, తుపాకుల నాగేశ్వరరావు, సారంగపాణి, సీపీఐ నాయకులు కే. సారయ్య, ఏపూరి బ్రహ్మం, రఘుపతి తదితరులు గురువారం సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకొని ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య వివిధ పార్టీల నాయకులతో మాట్లాడారు. పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని. విస్తరణ పనులు అనంతరం విగ్రహాలను పునః ప్రతిష్ఠిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



సర్దిచెబుతున్న ఎమ్మెల్యే

విగ్రహం తొలగించడం సరికాదు

ఇల్లెందుటౌన్,జనవరి4: దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన భగత్‌సింగ్ విగ్రహాన్ని కూల్చివేయడం సరికాదని విద్యార్థి సంఘాల నాయకులు ఖండించారు. గురువారం స్థానిక కార్యాలయంలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి హరీశ్‌గౌడ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాంబ, కార్యదర్శి పృధ్వీ, మాట్లాడుతూ సుభాశ్‌నగర్ సెంటర్లో రోడ్డు విస్తరణ పేరుతో భగత్‌సింగ్ విగ్రహం తొలగించడం అవమానకరమన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. వేణు, సాయిశశాంక్, సాయిరాం, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి సీతారామరాజు, గుమ్మడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా జాఫర్‌ఖాన్

ఇల్లెందురూరల్,జనవరి4: ఇల్లెందు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా(ఎంపీడీవో) ఎండీ. జాఫర్‌ఖాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేటలో ఎంపీడీవోగా పనిచేస్తూ బదిలీపై ఇల్లెందు వచ్చారు. గతంలో ఇల్లెందు ఎంపీడీవో కార్యాలయంలో టైపిస్ట్‌గా, సీనియర్ అసిస్టెంట్‌గా పది సంవత్సరాలు పనిచేసి ఉద్యోగోన్నతిపై గార్ల, గుండాల, తిరుమలాయపాలెం, సిద్దిపేట మండలాల్లో ఎంపీడీవోగా జాఫర్‌ఖాన్ పనిచేశారు. ఏడాదిగా ఇన్‌చార్జి ఎంపీడీవోగా ఈవోపీఆర్డీ కనకదుర్గ వ్యవహరిస్తున్నారు.



నూతన కోర్టు ప్రారంభం రేపు

ఇల్లెందుటౌన్,జనవరి4: ఇల్లెందులో నూతనంగా ఏర్పాటుచేసిన అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టును ఈ నెల 6న ప్రారంభించనున్నట్లు జూనియర్ సివిల్ జడ్జీ జే. శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఉమ్మడి జిల్లా జడ్జీ ఎం. లక్ష్మణ్ ప్రారంభిస్తారని, అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని ఆయన పేర్కొన్నారు. ఇల్లెందులో రెండవ కోర్టు మంజూరుచేయగా కోర్టును 24 ఏరియాలో గల సింగరేణి పాత వైద్యశాల భవనాన్ని కేటాయించి ప్రభుత్వ నిధులతో మరమ్మతులు చేయించారు.

పోలీసు సిబ్బందికి హైదరాబాద్‌లో శిక్షణ

ఇల్లెందు,జనవరి4: పోలీసుస్టేషన్ల ఆధునీకరణ చర్యల్లో భాగంగా ఇల్లెందు, కొత్తగూడెం పోలీస్ సబ్‌డివిజన్‌ల పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బందికి గురువారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎస్పీ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు ఎస్ఐలు నరేష్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బందికి టీ-స్కోప్ యాప్, సాంకేతికపరమైన అంశాలపై శిక్షణ కల్పించారు.



హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ వద్ద జిల్లా పోలీసులు

రేపు కొత్తగూడెంలో సదరం శిబిరం

ఇల్లెందురూరల్, జనవరి4: జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో శనివారం సదరం క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఐకేపీ మండల ఏపీఎం కామిశెట్టి దుర్గారావు తెలిపారు. వికలాంగులు ఆధార్‌కార్డ్, రేషన్‌కార్డ్, అంగవైకల్యం సర్టిఫికెట్‌తో సదరం క్యాంప్‌కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక సెర్ప్ కార్యాలయంలో టోకెన్లను తీసుకొని క్యాంప్‌కు హాజరుకావాలని సూచించారు.